# దేవుడి భూమి కబ్జాకు శ్రీకారం చుట్టారు..!

**ప్రజలు తగిన బుద్ధి చెప్పి ఇంట్లో కూర్చోబెట్టారు..**
**దేవుడి భూమి దేవుడికే చెందాలి.**
**ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి**
**మున్సిపల్ సమావేశంలో**
**సంత స్థలం పై వాడివేడిగా చర్చ..**


మాట్లాడుతున్న చైర్ పర్సన్ కరుణశ్రీ


మీడియా సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే మేఘా రెడ్డి

**పెబ్బేరు,జనవరి 12,ప్రభాత వార్త :** వేణుగోపాల స్వామి భూమిని కబ్జా చేసేందుకు కొందరు సన్నాసులు గతంలో శ్రీకారం చుట్టారని ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి విమర్శించారు. మున్సిపల్ కార్యాలయంలో శుక్రవారం చైర్ పర్సన్ కరుణశ్రీ అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ఎమ్మెల్యేతో పాటు జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ సంచిత్ గాంగ్వర్ ముఖ్య అతిథిలుగా పాల్గొన్నారు. మున్సిపల్ కేంద్రంలోని వివిధ వార్డులో నెలకొన్న పలు సమస్యలను కౌన్సిలర్లు సభ దృష్టికి తీసుకెళ్లారు. రోడ్డు వెడల్పు ప్రక్రియలో భాగంగా పూర్తిగా 42మంది ఇండ్లు కోల్పోగా, 102 మంది స్వల్పంగా ఇండ్లు కోల్పోయిన వారికి ఎలాంటి పరిహారం ఇచ్చారని అధికారులను ఎమ్మెల్యే ప్రశ్నించారు. గతంలో ఎంత మందికి డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు పట్టాల పంపిణీ అవకతవకలు జరిగాయని ఆరోపణలు వినిపిస్తున్నాయని ఎమ్మెల్యే పేర్కొన్నారు. గతంలో ఓఆర్సీ రద్దు చేసి రూ.10 లక్షలు గ్రామ పంచాయతీ పై డిపాజిట్ చేసిన విషయాన్ని కౌన్సిలర్లు ఎల్లస్వామి, సువర్ణ సభ దృష్టికి తీసుకెళ్లారు. గత రెండు ఏండ్లుగా సంత టెండరు ఎందుకు వేయడం లేదని ప్రశ్నించారు. సంతకు సంబంధించిన 30.19 గుంటల భూమికి కంచె నిర్మాణం చేసి తిరిగి సంత టెండర్ నిర్వహించాలని కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్లు కోరారు. ఈ సందర్భంగా మీడియాతో ఎమ్మెల్యే మాట్లాడుతూ దేవుని భూమిని ఆక్రమించుకోవలనుకున్న దుష్టులకు ప్రజలు ఎన్నికల్లో తగిన బుద్ధి చెప్పి ఇంట్లో కూర్చోబెట్టారని విమర్శించారు. దేవుడి పేరిట ఉన్న భూమిని దురుబుద్ధితో పూజారుల పై ఓ ఆర్సీ తెచ్చి దక్కించుకోవాలని చూశారని అలాంటి వారికి తగిన గుణపాఠం చెప్పారని తెలిపారు. మున్సిపల్ కౌన్సిల్ తీర్మానం చేస్తే పూజరులకు న్యాయం చేస్తాం. దేవుడి భూమి దేవుడికే చెందేలా చర్యలు చేపడతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ అదిశేషు, కౌన్సిలర్లు, అధికారులు పాల్గొన్నారు.

## వివేకాంనందుని అడుగు జాడల్లో నడుద్దాం..

**జయంతి వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి**

**నారాయణపేట ప్రతినిధి,జనవరి12 ప్రభాతవార్త:** స్వామి వివేకానందుని స్ఫూర్తిగా తీసుకుని, ప్రతి ఒక్కరూ ఆయన అడుగుజాడల్లో నడిచేందుకు ప్రయత్నించాలని ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి సూచించారు. వివేకానంద 161వ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి పూజా కార్యక్ర మాలు చేపట్టారు. అనంతరం ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి మాట్లాడుతూ చికాగోలో జరిగిన ప్రపంచ సర్వమత సమ్మేళనంలో మాట్లాడుతూ ప్రియమైన సోదర సోదరీమణులారా అని ఇంగ్లీష్‌లో అనగానే ఒక్కసారిగా హాలు మొత్తం లేచి నిలబడి చప్పట్లతో మార్మోగిందని అన్నారు. ఆ తర్వాత భారతదేశ ఔన్నత్యాన్ని ప్రపంచానికి చాటి చెప్పారని తెలిపారు. ప్రపంచంలోని అన్ని దేశాల గౌరవా లను భారతదేశం తన భుజస్కందాలపై మోస్తుందని ఉదహరించారు. నేటి యువతకు వివేకానంద బోధనలు ఆదర్శనీయమని అన్నారు. కార్యక్రమంలో నేతలు కోళ్ళ వెంకటేష్, టౌన్ ప్రెసిడెంట్ రవికుమార్, గోలపల్లి నారాయణ, కట్టా వెంకటేష్, పెద్దింటి మల్లేష్, శాలంబిన్ ఉమర్, బి. వెంకటేష్, సురెందర్‌గౌడ్, నగేశ్, కల్లూరి గోవర్ధన్, ఫయాజ్, రెహమాన్, ఇతర నేతలు పాల్గొన్నారు.


స్వామి వివేకానంద జయంతి వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి

## మాత శిశు సంరక్షణ ఆసుపత్రి సందర్శన..

**మెరుగైన సేవలు అందిస్తున్న వైద్యులకు అభినందన....**

**జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్**

**వనపర్తి ప్రతినిధి,జనవరి 12,ప్రభాతవార్త :** జిల్లా కేంద్రంలోని యం సి హెచ్ మాత శిశు సంరక్షణ ఆసుపత్రిని శుక్రవారం లోకల్ బాడీ కలెక్టర్ సంచిత్ గంగ్వర్, వైద్యులతో కలిసి జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవర్ సందర్శించారు. ముందుగా ఆసుపత్రిలో మెరుగైన సేవలు అందిస్తున్న వైద్యులను కలెక్టర్ అభినందించారు. ఆసుపత్రిలో అందుతున్న వైద్య సేవల గురించి స్వయంగా బాలింతలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం రోగులకు అందిస్తున్న భోజనం పై ఆరా తీశారు అదేవిధంగా ఆస్పత్రి ఆవరణలో క్రిటికల్ కేర్ వద్ద జరుగుతున్న పనులను పరిశీలించి నాణ్యతవంతంగా పనులు జరపాలని నాణ్యతవంతమైన సిమెంట్ సీకులు ఉపయోగించాలని కలెక్టర్‌కాంట్రాక్టర్ సూచించారు. టీ హబ్లో జరుగుతున్న టెస్టులగురించి అక్కడి సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో జిల్లాఆసుపత్రి సూపరిడెంట్ డాక్టర్ నరేంద్రకుమార్, సిఎస్ఆర్ ఎమ్ ఓ డాక్టర్ రవిశంకర్ ఆర్ఎంఓ డాక్టర్ బంగారయ్య హెచ్ఓడి కిరణ్మై అరుణ కుమారి, పిడిఆర్టిహెచ్ఓడి చంద్రమో హన్ తదితర సిబ్బంది పాల్గొన్నారు.




మాత శిశు సంరక్షణ ఆసుపత్రిని సందర్శించిన కలెక్టర్

## దోపిడికి పాల్పడిని నలుగురు నిందితులు అరెస్ట్...

**-రూ.4.50లక్షల సొమ్ము రీకవరి**

**కల్వకుర్తి,జనవరి12 ప్రభాతవార్త:** కల్వకుర్తి పట్టణంలోని శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో దోపిడికి పాల్పడిన నలుగురిని అరెస్ట్ చేసి రూ.4.50లక్షల విలువ కలిగిన సొమ్మును స్వాధీనం చేసుకున్నట్లు జిల్లా ఎస్పీ గైక్వాడ్ వైభవ్ రఘునాథ్ తెలిపారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని కార్యాలయ సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ కల్వకుర్తి పట్టణానికి చెందిన కొండపల్లి ఆంజనేయులు, కొండపల్లిస్వామి, సిరిగిరి శంకర్, కొండపల్లి శివప్రసాద్‌లను అదుపులోకి తీసుకొని1.6తులాల బంగారం, 5ద్విచక్ర వాహనాలను, 21.9తులాల వెండిని, 58.8 కిలోల పంచలోహాలను స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. కల్వకుర్తి పట్టణంలోని హైదరాబాద్ చౌరస్తాలో వాహనాలను తనిఖీ చేస్తుండగా గమనించిన వారు ద్విచక్రవాహనాలపై తప్పించుకునేందుకుయత్నించగా పసిగట్టిన సిబ్బంది వారిని వెంబడించి పట్టుకోవడం జరిగిందని, కొండపల్లి ఆంజనేయులుపై వివిధ పోలీస్‌స్టేషన్‌లో 16కేసులు, స్వామిపై 11కేసులు గతంలో నమోదైనట్లు వెల్లడించారు. శివప్రసాద్‌పై 2 కేసులు, సిరిగిరి శంకర్‌పై ఎలాంటి కేసులు నమోదు కాలేదన్నారు. నిందితులను కోర్టులో హాజరు పరిచి రిమాండ్‌కు తరలించినట్లు ఎస్పీ పేర్కొన్నారు. కార్యక్రమంలో డీఎస్పీపార్థసారథి, సీఐ ఆంజనేయులు, ఎస్ఐ రమేష్, రాజు, సిబ్బందిలు చిరంజీవి, నజీరుద్దిన్ తదితరులు ఉన్నారు.


నిందితుల వివరాలు వెల్లడిస్తున్న ఎస్పీ

## నల్లమలలో తీవ్ర విషాదం..
## పిల్లల్ని చంపి తాను ఆత్మహత్య..

**లింగాల,జనవరి12 ప్రభాతవార్త:** కొత్తబట్టల కోసం పిల్లల్ని చంపి తాను ఆత్మహత్య చేసుకుంది. ఈ సంఘటన నల్లమల ప్రాంతంలోని లింగాల మండలం రాంపూర్ పెంటలో గురువారం రాత్రి ఈ దారుణం జరిగింది. పూర్తి వివరాల్లోకి వెళితే రాంపూర్ పెంటలోని చిన్న బయ్యన్నకు ఇద్దరు భార్యలు. వీరికి ఎనిమిది సంతానం ఉన్నారు. చిన్నబయ్యన్న కృష్ణానదిసమీపంలో ఉన్న పెద్దవాగు బేస్‌ద్ద వాచర్‌గా పని చేస్తున్నాడు. బయ్యన్నకు నాలుగైదు నెలలుగా ఎలాంటి జీతం రాలేదు. అయితే భార్య నాగమ్మ సంక్రాంతిపండగకు పిల్లలకు కొత్త బట్టలు కావాలని భర్తతో గొడవ పడింది. వారి ఇద్దరి మధ్య కొంతసేపు గొడవ జరిగింది. కొంత సమయం తరువాత బయ్యన్నకు పైప్‌లైన్ కూలీ డబ్బులు రావడంతో బట్టలు కొనేందుకు బయ్యనన తన ఇంటి నుంచి అమ్రాబాద మండలం మన్ననూర్ వెళ్లాడు. ఇంతలోనే తన నలుగురి సంతానంలో ఆడపిల్లలు యాదమ్మ (1), జయమ్మ (3) గొంతు నులిమి చంపేసింది. తాను ఏమి చేయలేక ఆత్మహత్య చేసుకుంది. దీంతో రాంపూర్ పెంటలో విషాదం నెలకొంది.

## స్వామి వివేకానంద జయంతిలో పాల్గొన్న ఎమ్మెల్యే పర్ణికరెడ్డి

**నారాయణపేట ప్రతినిధి, జనవరి 12 ప్రభాతవార్త :** జిల్లా యువజన క్రీడలశాఖ వారు నిర్వహించిన టుకె రన్‌ను ఎమ్మెల్యే పర్ణికరెడ్డి జెండా ఊపి ప్రారంభించారు. కార్యక్రమంలో జిల్లా డీఈఓ అబ్దుల్‌గని, సీనియర్ కౌన్సిలర్ సుధాకర్ కౌన్సిలర్ సలీం, హనుమంతన్న, రమేష్, జిల్లా స్కూల్‌గేమ్ సెక్రటరీ గొడుగు నర్సింలు, డివైఎస్ఓ అసిస్టెంట్ సాయినాథ్, సీనియర్ రిటైర్డ్ వ్యాయామ ఉపాధ్యాయులు బి. నర్సింలు, వ్యాయామ ఉపాధ్యాయులు రత్నయ్య, బాలరాజు, వెంకటప్ప, అనంతసేన, రాజశేఖర్, వేణు, కృష్ణవేణి, రాధిక, శ్రీలత పిఈటిలు యువకులు, విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు. ఈ ఎమ్మెల్యే పర్ణికరెడ్డి మాట్లాడుతూ స్వామి వివేకానంద ఆదర్శాలను స్ఫూర్తిగా తీసుకోవాలని జాతి నిర్మాణానికి యువకులు ముందుండాలని సూచించారు.


టుకు రన్‌ను జెండా ఊపి ప్రారంభిస్తున్న దృశ్యం

# మహబూబ్‌నగర్ వార్త



నాగర్‌కర్నూల్ / వనపర్తి / జోగులాంబ గద్వాల / నారాయణపేట

# ప్రమాదాలకు స్పాట్

**44వ జాతీయ రహదారిపై ప్రమాద ప్రాంతాలు..**

1. బాలానగర్ మండల కేంద్రంలోని చౌరస్తా
2. బాలానగర్ పరిధిలోని కేతీరెడ్డిపల్లి క్రాస్ రోడ్డు
3. బాలానగర్ పరిధిలోని రంగారెడ్డి గూడ చౌరాస్తా
4. రాజాపూర్ మండలంలోని ముదిరెడ్డిపల్లి చౌరాస్తా
5. జడ్చర్ల పరిధిలోని పోలెపల్లి సెజ్ చౌరాస్తా.
6. జడ్చర్ల పరిధిలోని మాచారం క్రాస్ రోడ్డు..
7. జడ్చర్ల పరిధిలోని బూరెడ్డిపల్లి క్రాస్ రోడ్డు..
8. జడ్చర్ల పరిధిలోని మాచారం క్రాస్ రోడ్డు్.మల్లెబోయిన్‌పల్లి క్రాస్ రోడ్డు
9. మూసాపేట పరిధిలోని చౌరస్తా
10. అడ్డాకుల చౌరస్తా

***167వ జాతీయ రహదారిపై...***

11. జడ్చర్ల పరిధిలోని ఫ్లై ఓవర్ బ్రిడ్జి హౌసింగ్ బోర్డు కాలనీ
12. జడ్చర్ల పరిధిలోని ఫ్లైఓవర్ బ్రిడ్జి ఎల్ఐసీ ఆఫీస్
13. జడ్చర్ల పరిధిలోని గంగాపూర్ లిమిట్స్ లో..
14. న్యూటౌన్ నుంచి అంబేద్కర్ చౌరస్తా
15. మిడ్జిల్ మండల పరిధిలో..
16. భూత్పూర్ మండల పరిధిలోని అమిస్తాపూర్‌లో..
17. ఏనుగొండ వద్ద



- ఉమ్మడి జిల్లాలో హైవేపై యాక్సిడెంట్ స్పాట్లు
- అత్యంత ప్రమాదకరంగా బ్లాక్ స్పాట్లు
- గడిచిన మూడేండ్లలో ప్రమాదాల ఆధారంగా గుర్తింపు
- అప్రమత్తంగా ఉండాలంటున్న ఆర్టీఏ, పోలీస్ అధికారులు

మహబూబ్‌నగర్ బ్యూరో, జనవరి 12, ప్రభాతవార్త: జాతీయ రహదారిపై రయ్ రయ్ మంటూ దూసుకుపోవడం సరదాగా అనిపించినా రెప్పపాటులో ప్రమాదాలు జరిగి ప్రాణాలు కోల్పోవడం బాధను మిగిలిస్తున్నది. అయితే జాతీయ రహదారులపై బ్లాక్ స్పాట్లు అత్యంత ప్రమాదకరంగా మారుతున్నాయి. వీటిపై పోలీస్, ఆర్టీఏ అధికారులు చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉన్నది. ఉమ్మడి మహబూబ్‌నగ్ జిల్లా అత్యంత ప్రమాదకరమైన ప్రమాద ప్రాంతాలను నేషనల్ హైవే అధికారులు, ఆర్టీఏ అధికారుల, పోలీస్ యంత్రాంగం సమిష్టిగా గుర్తించింది. ఈమేరకు ఆయా ప్రాంతాల్లో జాగ్రత్తగా వాహనాలు నడిపించాలని సూచిస్తున్నారు. ఇప్పటికే చాలా సార్లు ప్రమాదాలు జరిగే ప్రాంతాలపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించారు.

**బ్లాక్ స్పాట్‌ను అంటే..**

భారతీయ రోడ్ రవాణా మంత్రిత్వ శాఖ ప్రకారం ఏదైనా జాతీయ రహదారిపై 500మీటర్ల పరిధిలో గడిచిన మూడేండ్లలో అత్యంత దారుణ ప్రమాదాలు అయిదు జరిగి దానిలో 10మందికిపైగా మరణించినా లేదా తీవ్రంగా గాయపడినా దానిని బ్లాక్ స్పాట్‌గా గుర్తిస్తారు.




అయితే ఒక్క మహబూబ్‌నగర్ జిల్లాలోనే 16కుపైగా బ్లాక్ స్పాట్లు ఉండడం గమనార్హం. అయితే బ్లాక్ స్పాట్ల వద్ద రహదారిపై సరిదిద్దు చర్యలకు పోలీస్, ఆర్డీఏ, నేషనల్ హైవే అధికారులు సంయుక్తంగా కృషి చేస్తున్నారు. బ్లాక్ స్పాట్లు గుర్తించి ప్రదేశాల్లో రహదారుల విస్తరణ, మలుపుల వద్ద చెట్ల తొలగింపు, ఎత్తు ప్రదేశాల్లో రోడు సమతలంగా చేయడం, సూచిక బోర్డులు లాంటి చర్యలు తీసుకుంటున్నారు.

**224ప్రమాదాలు..237 మరణాలు..**

రోడ్డు ప్రమాదాలు ఆందోళన కలిగిస్తున్నాయి. గత యేడాదిలో ఒక్క మహబూబ్‌నగర్ జిల్లాలో 237మంది రోడ్డు ప్రమాదంలో మరణించారు. అయితే వీటిపై 224 కేసులు నమోదు చేయగా 224మంది క్షతగాత్రులయ్యారు. అయితే ప్రధానంగా మద్యం సేవించి వాహనాలు నడపడం, అతివేగంగా వాహనాలు నడుపడం తరుచూ ప్రమాదాలకు కారణాలుగా అధికారులు చెబుతున్నారు. వీటికితోడు జాతీయ రహదారిలో ఇష్టారీతిగా రోడ్డు కోతలు పెట్టి అటు ఇటు వాహనాలు తిరుగుతుండడం ప్రమాదాలకు కారణంగా చెబుతున్నారు. 2022తో పోల్చితే 2023లో ప్రమాదాలు, మరణాల సంఖ్య కాస్త పెరిగింది.

**ఒకే రోజు ఐదుగురు..**

గత వారం రోజుల కింద జాతీయ రహదారిపై బాలానగర్ చౌరాస్తా వద్ద అతివేగంగా వచ్చిన డీసీఎం బైక్, ఆటోను ఢీకొట్టడంతో ముగ్గురు అక్కడికక్కడే మరణించగా మరో ఇద్దరు మహబూబ్‌నగర్ జనరల్ దవాఖానకు తరలించాక మృత్యువాత పడ్డారు. బాలానగర్‌లో సంత ఉండడం, అత్యంత రద్దీ ప్రాంతం కావడంతో తరుచూ ప్రమాదాలు జరుగుతున్నాయి. ఇప్పటికే పలుమార్లు ఆయా గ్రామస్తులు వినతులు సమర్పించినా అండర్‌పాస్ కానీ ఫ్లైఓవర్ కానీ ఏర్పాటుకు అడుగులు పడకపోవడంతో ప్రమాదాలకు నిలయంగా మారింది, అయితే మొన్నటి ప్రమాదం తర్వాత జడ్చర్ల ఎమ్మెల్యే అనిరుధ్‌రెడ్డి స్పందిస్తూ ఫ్లైఓవర్ విషయమై సీఎం రేవంత్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్లనున్నట్లు వెల్లడించారు.

# పెండింగ్ దరఖాస్తులను పరిష్కరించాలి..!

**కళ్యాణలక్ష్మి చెక్కులను పంపిణీ చేయాలి**
**మహబూబ్‌నగర్ జిల్లా కలెక్టర్ జి రవినాయక్**
**తహసిల్దార్ రెవెన్యూ అధికారులతో విడియో కాన్ఫరెన్స్**

**మహబూబ్‌నగర్ బ్యూరో,జనవరి 12 ప్రభాతవార్త :** రెవెన్యూకు సంబంధించి వివిధ పథకాల కింద పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులన్నింటిని పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ జి. రవినాయక్ రెవెన్యూ అధికారులను ఆదేశించారు. శుక్రవారం ఆయన కలెక్టర్ కార్యాలయం నుండి తహసిల్దార్‌లు, రెవెన్యూ అధికారులతో రెవెన్యూ అంశాలపై విడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. పంపిణీ చేయాల్సిన కళ్యాణలక్ష్మి చెక్కులన్నింటిని ఎమ్మెల్యే ద్వారా పంపిణీ చేయించాలని చెప్పారు. ఆదాయం, కుల ధృవపత్రాల దరఖాస్తులు తహసిల్దార్‌ల వద్ద 570 వరకు పెండింగ్ ఉన్నట్లు ఆన్‌లైన్‌లో సమాచారం ఉందని, వాటన్నింటిని వచ్చేవారం నాటికి పరిష్కరించాలని ఆదేశించారు. సీఎం ప్రజావాణి, రెగ్యులర్ ప్రజావాణిలో ఉన్న దరఖాస్తులను సైతం జాప్యం లేకుండా పరిష్కరించాలని, ముఖ్యంగా సీఎం ప్రజావాణికి సంబంధించి పంపించే సమాధానాలను రెవెన్యూ అదనపు కలెక్టర్ పూర్తిగా పరిశీలించిన తర్వాత వెబ్‌సైట్‌లో అప్‌లోడ్ చేయాలని చెప్పారు. ధరణిలో ఆయా అంశాలలో తహసిల్దార్‌లు ఎప్పటికప్పుడు పరిష్కారం బాగా చేస్తున్నప్పటికి డిసెంబర్ తర్వాత వచ్చిన అన్ని దరఖాస్తులను మంగళవారంలోగా పరిష్కరించాలని, పెండింగ్ మ్యుటేషన్లు మాత్రం నూటికి నూరు శాతం క్షేత్రస్థాయిలో పరిశీలించిన తర్వాతే పరిష్కరించాలని ఆదేశించారు. వచ్చేవారం నాటికి పెండింగ్ సక్సెషన్లు అన్ని పూర్తి చేయాలని, జిఎల్ఎంలో 273 దరఖాస్తులు ఉన్నాయని వాటిని వచ్చే వారం లోగా పరిష్కరించాలని ఆదేశించారు. ఈ ఆఫీస్ ద్వారా వీలైనంత ఎక్కువ ఫైళ్లు జనరేట్ అయ్యేలా చూడాలని చెప్పారు. డబుల్ బెడ్‌రూం ఇండ్లకు సంబంధించి లబ్దిదారులకు కేటాయించిన ఇండ్ల ఉత్తర్వులు కాపీలను తక్షణమే ఇవ్వాలని, అలాగే పట్టా జిరాక్స్‌లు ఉన్నచోట జిరాక్సులు సమర్పించాలని చెప్పారు. ఎస్సీ, ఎస్టీ కమిషన్ ఫిర్యాదులకు సంబంధించిన నివేదిక తక్షణం పంపించాలని అన్నారు. ఎన్నికలకు సంబంధించి నవంబర్ 1 నుంచి ఇప్పటివరకు జిల్లాలోని మూడు నియోజకవర్గాలలో సుమారు పదివేల వరకు వివిధ ఫారమ్స్ పెండింగ్‌లో ఉన్నాయని, వాటిని పరిష్కరించాలని, ఈ అంశంపై వచ్చే మంగళవారం ప్రత్యేకించి విడియో కాన్ఫరెన్స్ నిర్వహించనున్నట్లు ఆయన తెలిపారు. ప్రజాపాలన సందర్భంగా అన్ని మండలాలలో సేకరించిన అప్లికేషన్ల డేటా ఎంట్రీ పూర్తయిందని, తహసిల్దార్‌లు దరఖాస్తులన్నింటిని భద్రంగా వారి స్వాధీనంలో ఉంచుకోవాలని చెప్పారు. స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శివేంద్రప్రతాప్, రెవెన్యూ అదనపు కలెక్టర్ ఎస్.మోహన్‌రావు, సర్వే ల్యాండ్ రికార్డుల ఎడి కిషన్‌రావు, హౌసింగ్ ఈఈ వైద్యం భాస్కర్, కలెక్టరేట్ విభాగాల అధిపతులు, అన్ని మండలాల తహసిల్దార్‌లు, డిటిలు ఈ విడియో కాన్ఫరెన్స్‌కు హాజరయ్యారు.


విడియో కాన్ఫరెన్స్‌లో మాట్లాడుతున్న కలెక్టర్ జి. రవినాయక్

## రానున్న వేసవిలో తాగునీటి ఎద్దడి తలెత్తకుండా చర్యలు చేపట్టాలి..

**- చెంచుగుడాల్లో నీటి ఎద్దడి నివారణకు చర్యలు చేపట్టాలి:జిల్లా కలెక్టర్ పి.ఉదయ్‌కుమార్**

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, జనవరి 12 ప్రభాత వార్త:** రాబోయే వేసవిలో జిల్లా వ్యాప్తంగా గ్రామాలు, మున్సిపాలిటిల్లో నీటిఎద్దడి రాకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని నాగర్‌కర్నూల్ కలెక్టర్ పి.ఉదయ్‌కుమార్ మిషన్ భగీరథ అధికారులను ఆదేశించారు. తాగునీటి వేసవి ప్రణాళికపై శుక్రవారం నాగర్‌కర్నూల్ కలెక్టరేట్ వీడి యో కాన్ఫరెన్స్ సమావేశపు హాల్‌లో ఆర్‌డబ్ల్యూఎస్, మిషన్ భగీరథ, విద్యుత్ అధికారు లతో సమీక్ష నిర్వహించారు. 4మున్సిపాలిటిల్లో 86వార్డులు, 20 మండలాల్లోని 726 గ్రామాల్లో నీటి వనరులను ఒక్కొ ఏఈతో కలెక్టర్ స్వయంగా అడిగి తెలుసుకున్నారు. ఏ గ్రామంలో ఏ సమస్యతో తాగునీరు సరఫరా కావడం లేదు, అందుకు కావాల్సిన మరమ్మత్తుల నిధుల అంచనాలను సైతం సమావేశంలో కలెక్టర్ నిర్ధారించారు. జిల్లా వ్యాప్తంగా ఎక్కడైన గ్రామాల్లో మరమ్మత్తులకు అవసరమైన పనులను వెంటనే చేపట్టి పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. పైపులను ఇతర చిన్న చిన్న మరమ్మత్తులకు కావాల్సిన రూ.1.50కోట్ల నిధులను మంజూరు చేయనున్నట్లు ఆయన తెలిపారు. ఎక్కడైన గ్రామాల్లో విద్యుత్ సమస్యలు ఉంటే వెంటనే ఏర్పాటు చేయాలని విద్యుత్ శాఖ ఎస్సీ లీలావతిని కలెక్టర్ ఆదేశించారు. గ్రామాల్లో పనిచేసే లైన్‌మెన్ల నీటి వృధా కా కుండా పకడ్బంది చర్యలు చేపట్టాలని కలెక్టర్ ఆదేశించారు. నాగర్‌కర్నూల్ జిల్లా వ్యాప్తంగా 20 మండలాల్లోని 726 గ్రామాల్లో 1,92, 338 కుటుంబాలు, నాగర్‌కర్నూల్ మున్సిపాలిటిలో 10,625, కల్వకుర్తి మున్సిపాలిటిలో 9672, అచ్చంపేట మున్సిపాలిటిలో 7200, కొల్లాపూర్ మున్సిపాలిటిలో 600 కుటుంబాలు ఉన్నాయని, ప్రతి రోజుకు గ్రామ స్థాయిలో 100లీటర్లు, పట్టణ స్థాయిలో 135 లీటర్ల చొప్పున తాగునీటిని అందించాలని, ఒక నెలకు 0.7 టీఎంసీ నీరు జిల్లాలో తాగునీటి అవసరాలకు తప్పనిసరిగా వినియోగించాలని కలెక్టర్ సూచించారు.

రానున్న ఏడు మాసాల పాటు తాగునీటి అవసరాలకు తప్పనిసరిగా వినియోగించాలని కలెక్టర్ పేర్కొ న్నారు. నల్లమల్ల ఆవాస ప్రాంతాల్లోని మైదాన స్థలాల్లో బోరు వెల్స్ వేసి పైపులైన్ ద్వారా తాగునీటిని అందించే ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ ఆదేశించారు. సమావేశంలో అదనపు కలెక్టర్ లోకల్ బాడీ కుమార్‌దీపక్, మహబూబ్‌నగర్ సర్కిల్ మిషన్ భగీరథ సూపరింటెండెంట్ ఇంజనీర్ కే.వెంకటరమణ, జిల్లా పంచాయతీ అధికారి కృష్ణ, ఎలక్ట్రిసిటి ఎస్సీ లీలావతి, మిషన్ భగీరథ ఈఈలు శ్రీధర్‌రావు, సుధాకర్ సింగ్, మిషన్ భగీరథ డీఈలు హేమలత, మల్లేశ్వర్‌రావు, సురేష్, సుదర్శన్, ఏఈలు తదితరులు ఉన్నారు.


సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్

## అర్ధరాత్రి ఆసుపత్రి అకస్మిక తనిఖీ....

**- రోగుల పరిస్థితులపై ఆరా తీసిన ఎమ్మెల్యే**

**అచ్చంపేట, జనవరి 12 ప్రభాతవార్త:** ఎన్నో ఆరోగ్య సమస్యలతో సతమతమవుతూ ఆసుపత్రుల్లో చేరిన రోగులను ఆసుపత్రి సిబ్బంది పట్టించుకొని రోగుల రోగాలను నయం చేసేందుకు కృషి చేస్తున్నారా లేదా అనే అర్ధరాత్రి వేళల్లో రోగుల పరిస్థితిపై ఆరా తీసేందుకు ఆసుపత్రిని సందర్శించి రోగులకు నాణ్యమైన వైద్యాన్ని అందించాలని వైద్య సిబ్బందికి ఆదేశాలు జారీ చేసిన అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ. గురు వారం అర్ధరాత్రి అచ్చంపేట పట్టణంలోని 100 పడకల ఆసుపత్రిని అకస్మికంగా తనిఖీ చేశారు. ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న రోగులను పరామర్శించి వారి ఆరోగ్య పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం వైద్య సిబ్బందితో మాట్లాడుతూ చికిత్స కోసం ఆసుపత్రికి వచ్చిన రోగుల పట్ల నిర్లక్ష్యం వహించవద్దని రోగాలను నయం చేసేందుకు వైద్య సిబ్బంది రోగులతో అప్యాయంగా పలుకరిస్తే సగం రోగం తగ్గుతుందని సూచించారు. అచ్చంపేట ప్రాంతంలో ఉన్న బడుగు, బలహీన వర్గాల ప్రజలే ప్రభుత్వాసుపత్రికి వైద్య సేవల కోసం వస్తున్నారని, వారికి ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా నాణ్యమైన వైద్యాన్ని అందించి రోగుల పట్ల చిత్తశుద్ధిని చాటాలని ఆయన పేర్కొన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు ఉన్నారు.


రాత్రివేళల్లో ఆసుపత్రిలో రోగులకు అందుతున్న వైద్య సేవలను అడిగి తెలుసుకుంటున్న ఎమ్మెల్యే

## పెండింగ్ పనులను త్వరగా పూర్తి చేయాలి..

**మహబూబ్‌నగర్ జడ్పీ చైర్ పర్సన్ స్వర్ణసుధాకర్‌రెడ్డి**

**మహబూబ్‌నగర్ బ్యూరో,జనవరి 12 ప్రభాతవార్త :** 15వ ఆర్థిక సంఘం నిధులకు సంబంధించి పెండింగ్‌లో ఉన్న పనులను త్వరగా పూర్తి చేయండని జిల్లా పరిషత్ చైర్ పర్సన్ స్వర్ణసుధాకర్‌రెడ్డి అన్నారు. శుక్రవారం జిల్లా పరిషత్‌లో నిర్వహించిన, జిల్లా ప్రజా పరిషత్ 7వ స్థాయి సంఘ (నిర్మాణ పనులు)పై నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఆమె మాట్లాడుతూ పెండింగ్‌లో ఉన్నపనుల వివరాలు అడిగి తెలుసుకున్నారు. కోయిల్‌సాగర్ లిఫ్ట్ ఇరిగేషన్‌కి సంబంధించి, చెక్‌డ్యాం నిర్మాణాలు, మిషన్ కాకతీయ, విద్యుత్ షాక్ వ్యవసాయ బావుల కనెక్షన్, రైతులకు విద్యుత్ సరఫరా, దళిత గిరిజన నివాసాల, మౌలిక సదుపాయాల విద్యుత్ స్థంభాల, గురించి వివిధ మండల స్థాయిలో భవన నిర్మాణాలపై చర్చించారు. సమావేశంలో డిప్యూటి సీఈఓ జి.మున్ని, పర్యవేక్ష అభియస్త, జిల్లా పంచాయతీరాజ్ ఇంజనీర్, ఇతర అధికారులు పాల్గొన్నారు.



## ఆపరేషన్ చేసి ప్రవసం చేసిన అచ్చంపేట ఎమ్మెల్యే..

**లింగాల,జనవరి 12 ప్రభాతవార్త :** పురిటి నొప్పులతో బాధపడుతున్న మహిళకు ఆపరేషన్ చేసి అచ్చంపేట ఎమ్మెల్యే డా.చిక్కుడు వంశీకృష్ణ తన వృత్తిధర్మం చాటుకున్నారు. లింగాల మండలానికి చెందిన ప్రసన్న అనే మహిళ పురిటి నొప్పులతో బాధపడుతుండడంతో కుటుంబ సభ్యులు అచ్చంపేట ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకెళ్లారు. కుటుంబ సభ్యులకు ధైర్యం, భరోసా కల్పించి ఆసుపత్రికి చేరుకుని తనవృత్తి ధర్మం ప్రకారం ఆపరేషన్ చేసి ప్రసవం చేశారు. మహిళ ఆడపిల్లకు జన్మనిచ్చింది. కుటుంబ సభ్యులు ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే చిక్కుడు మాట్లాడుతూ ప్రభుత్వ ఆసుపత్రులపై ప్రజలకు నమ్మకం కలిగించే విధంగా కృషి చేస్తున్నట్లు తెలిపారు.


ఆపరేషన్ చేసి ప్రసవం చేసిన అచ్చంపేట ఎమ్మెల్యే చిక్కుడు వంశీకృష్ణ

## వివేకానందుని స్ఫూర్తితో యువత ముందుకు సాగాలి:గ్రామ సర్పంచ్ బి.కృష్ణ



**కోయిల్‌కొండ,జనవరి 12 ప్రభాతవార్త :** స్వామి వివేకానంద స్ఫూర్తితో సమాజంలోని యువత ముందుకు సాగాలని గ్రామసర్పంచ్ బి. కృష్ణ పిలుపునిచ్చారు. శుక్రవారం మండల కేంద్రమైన కోయిల్‌కొండలోని స్వామి వివేకానంద చౌరస్తా ప్రాంతంలో జాతీయ యువజన దినోత్సవం వేడుకల సందర్భంగా స్వామి వివేకానందుని జయంతిని ఘనంగా నిర్వహించారు. స్వామి వివేకానంద వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ బి.కృష్ణ మాట్లాడుతూ భారతదేశ ఔన్నత్యాన్ని ప్రపంచ దేశాలకు చాటిచెప్పిన మహనీయుడు స్వామి వివేకానంద అని అన్నారు. వివేకానంద ఆశయ సాధనకోసం ప్రతి ఒక్కరం కృషి చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు జీనుగరి రవిందర్, మండల బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు వై. విద్యాసాగర్‌గౌడ్, యువజన సంఘాల అధ్యక్షులు, యువకులు, వివిధ పార్టీల నేతలు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## సహకార శాఖ గెజిటెడ్ ఉద్యోగుల సంఘం 2024 సంవత్సర డైరీ ఆవిష్కరణ..

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, జనవరి 12 ప్రభాతవార్త:**నాగర్‌కర్నూల్ జిల్లా సహకార శాఖ గెజిటెడ్ ఉద్యోగుల సంఘం 2024 సంవత్సర డైరీ ఆవిష్కరణ కార్యక్రమాన్ని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం నాగర్‌కర్నూల్ సమావేశపు హాల్ నందు నిర్వహించారు. శక్రవారం కార్యక్రమానికి నాగర్‌కర్నూల్ జిల్లా సహకార గెస్ట్ ఉద్యోగుల సంఘం అధ్యక్షులు ఎం.పద్యనాయక్ జిల్లా సహకార అధికారి నాగర్‌కర్నూల్ మరియు రఘునందన్‌రావుల చేతుల మీదుగా డైరీ ఆవిష్కరణ నిర్వహించారు.జిల్లా సహకార ఆడిట్ అధికారి కార్యదర్శి ఎం.రవికుమార్, కోశాధికారి బి.మధు, సహకార శాఖ నాన్‌గెజిటెడ్ ఉద్యోగుల సంఘంఅధ్యక్షులు జి.గోవర్ధన్‌గౌడ్, కార్యదర్శి పురుషోత్తంరావు, జిల్లా ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల అధ్యక్షులు రాజవర్ధన్‌రెడ్డి, కార్యదర్శి రాంమోహన్,జిల్లా సహకార గెజిటెడ్, నాన్ గెజిటెడ్ ఉద్యోగులు, సంఘ సీఈఓలు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా స్వామి వివేకానంద జయంతి..



**అడ్డాకుల,జనవరి 12 ప్రభాతవార్త :** అడ్డాకుల మండల కేంద్రంలో శుక్రవారం స్వామి వివేకానంద జయంతిని కాంగ్రెస్ నాయకులు ఘనంగా నిర్వహించారు. స్వామి వివేకానంద విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ స్వామి వివేకానంద భారతీయ తత్వాలను ప్రపంచానికి పరిచయం చేశారు. భారతీయ తత్వవేత్త ఆధ్యాత్మిక నాయకుడు గొప్ప ఆలోచన వ్యక్తి యువతకు మార్గ నిర్దేశకుడు విద్య వ్యవస్థకు జ్ఞానాన్ని అందించడంతో పాటు సామాజిక బాధ్యతను పెంపొందించాడని కొనియాడారు. కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి గంగుల శ్రీనివాస్‌రెడ్డి, సీనియర్ నాయకులు ఖాజామైనొద్దిన్,వెంకట్‌రెడ్డి, శేఖర్‌రెడ్డి,టౌన్ అధ్యక్షులు పరశురాములు, నిరంజన్‌గోరి, హనుమంతు, టి. రమేష్, ఎల్లయ్య, కార్యకర్తలు పాల్గొన్నారు.

## వివేకానందుని ఆశయాలను నెరవేర్చుదాం..

**పాలమూరు జిల్లా ఆర్‌ఎస్‌ఎస్ ప్రముఖ కట్ట ప్రభాకర్‌రెడ్డి**



**ఉప్పునుంతల,జనవరి 12 ప్రభాతవార్త :** స్వామి వివేకానందుని ఆశయాలను కొనసాగిద్దామని ఉమ్మడి పాలమూరు జిల్లా ఆర్‌ఎస్‌ఎస్ ప్రముఖ్ కట్ట ప్రభాకర్‌రెడ్డి పిలుపునిచ్చారు. శుక్రవారం మండల కేంద్రమైన ఉప్పునుంతల పోచమ్మ చౌరస్తాలో స్వామి వివేకానంద 161వ జయంతి వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. ఆయన చిత్రప టానికి పూలమాలలు వేసి నివాళులర్పించా రు. కార్యక్రమంలో ఆర్‌ఎస్‌ఎస్ ఉమ్మడి పాలమూరు జిల్లా ప్రముఖ్ కట్ట ప్రభాకర్‌రెడ్డితో పాటు వివేకానంద యూత్ సభ్యులు చింతగాళ మల్లయ్య, బిఆర్‌ఎస్ గ్రామ కమిటి అధ్యక్షుడు మేడమోని శ్రీనివాసులు, మేడమోని కాశన్న, సిహెచ్ సుధాకర్, నామని జగదీశ్వర్, మడ్డి శ్రీనివాసులు, మదనాగుల ఆంజనేయులు, గ్రామస్తులు కట్ట నారాయణరెడ్డి, బొల్లె వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు బహుమతులు అందజేత



**కొత్తకోట,జనవరి 12,ప్రభాతవార్త :** కొత్తకోట మండలం అప్పరాల గ్రామంలో ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో సంక్రాంతి పండుగ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డి సూచన సహకారంతో ఎంపీపీ గుంత మౌనిక ఆధ్వర్యంలో విద్యార్థులకు ముగ్గుల పోటీలు నిర్వహించారు.ఈ పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు.మొదటి నగదు బహుమతి 2 వేలు, రెండు నగదుబహుమతి 15 వందలు,మూడవ నగదుబహుమతి వెయ్యిరూపాయలు బహుమతిగా అందజేశారు.ఈ కార్యక్రమంలో జడ్పీ వైస్ చైర్మన్ వామన్ గౌడ్,సిడిసిచైర్మన్ చెన్నకేశవరెడ్డి,ఎంపీటీసీచిట్టెమ్మ కేశవులు,సర్పంచులు హిమబిందు శంకర్,లక్ష్మణ్ నాయక్,మాజీ మార్కెట్ చైర్మన్ భీమ్ రెడ్డి, బాల నారాయ ణ,నాయకులు అయ్యన్న,కృష్ణయ్య,విద్యార్థులు,ఉపాధ్యాయులు గోపాల్,నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## కెవిపిఎస్ మహనీయుల క్యాలెండర్ విడుదల



**వీపనగండ్ల,జనవరి 12,ప్రభాతవార్త :** వీపనగండ్ల మండల కేంద్రంలోని మహనీయులు అంబేద్కర్.జ్యోతిరావు పూలే.బాబు జగ్జీవన్ రావ్.విగ్రహాల దగ్గర శుక్రవారం నాడు కెవిపిఎస్ మహనీయుల మల్టీకలర్ 2024 క్యాలెండర్‌ను కెవిపిఎస్,కాంగ్రెస్, బిఆర్‌ఎస్,సిపిఎం,అంబేద్కర్ యూత్ నాయకుల చేతుల మీదుగా విడుదల చేశారు.కెవిపిఎస్ జిల్లా ఉపాధ్యాకులు మురళీ మాట్లాడుతూ ఆత్మగౌరవం,సమానత్వం,కుల నిర్మూల లక్ష్యాలతో ఏర్పడిన కెవిపిఎస్ కుల వివక్ష,అసమానతలపై పోరాటాలు చేసి ఎన్నో విజయాలు సాధించిందని అన్నారు.కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం రాజ్యాంగాన్ని నిర్వీర్యం చేసి దాని స్థానంలో మనుస్మృతి అమలు చేసే ప్రయత్నం చేస్తుందని అన్నారు.రాజ్యాంగాన్ని ప్రతి ఒక్కరు రక్షించుకొంటూ, రాజ్యాంగ ఫలాల ద్వారా అభివృద్ధి సాధించాలని అన్నారు.దళిత,బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి ప్రభుత్వాలు కృషి చేసే విధంగా ఐక్య ఉద్యమాలు కొనసాగిస్తామని అన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షులు గొదల బీరయ్య యాదవ్,మండల సీనియర్ నాయకులు ఎత్తం కృష్ణయ్య,వై.ఎస్.వెంకటయ్య,డీలర్ల సంఘం మండల అధ్యక్షులు బస్వరాజ్ గౌడ్,కాంగ్రెస్ పార్టీ యూత్ మండల అధ్యక్షులు పాము రాజశేఖర్,గ్రామ పార్టీ అధ్యక్షులు నక్క విష్ణు,నాయకులు గోపి, మద్దిలేటి బిఆర్‌ఎస్ నాయకులు ముంత శివ యాదవ్,చిన్న రాము,శేఖర్,కురుమయ్య, మద్దిలేటి, అంబేద్కర్ యూత్ సభ్యులు సహదేవ్,ఓంకార్ కెవిపిఎస్ నాయకులు వెంకటేష్ రఘు,సిపిఎం పార్టీ ఈశ్వర్,రామన్ గౌడ్ నవీన్ తదితరులు పాల్గొన్నారు.

## కొత్త మండలంలో మొదలైన ధరణి భూ రిజిస్ట్రేషన్లు..



**ఇటిక్యాల జనవరి 12, ప్రభాతవార్త:** ఎర్రవల్లి కొత్త మండలంలో శుక్రవారం ధరణిలో ఆన్‌లైన్ చేసేకున్న భూ యజమానులకు సంబంధించిన భూముల రిజిస్ట్రేషన్‌లను ఎర్రవల్లి మండల ఇంచార్జి తహసీల్దార్ నందిని భూ రిజిస్ట్రేషన్లను ప్రారంభించారు. ఇటిక్యాల మండల పరిధిలోని ఎర్రవల్లి గ్రామపంచా యితీని కొత్త ప్రభుత్వం ప్రజల కోరిక మేరకు 11 రెవెన్యూ గ్రామాలు, 15 కొత్త గ్రామ పంచాయితీలతో కలిపి సెప్టెంబర్ 5వ తేదీన అప్పటి వ్యవసాయ శాఖ మంత్రి నిరంజన్ రెడ్డి అప్పటి అలంపూరు ఎమ్మెల్యే అబ్రహం చేతుల మీదుగా కొత్త ఎర్రవల్లి మండలాన్ని ప్రారంభించారు. అసెంబ్లీ ఎన్నికలు ముగియడంతో ఎర్రవల్లి మండల ఇంచార్జి తాహసీల్దార్ నందినికి జిల్లా కలెక్టర్ ధరణి లాగిన్ కేటాయించారు. ఎర్రవల్లి కొత్త మండలంలో శుక్రవారం నుండి బూ రిజిస్ట్రేషన్లు మొదలుకాగా 6 రిజిస్ట్రేషన్లు చేయడం జరుగుతుందని ఎర్రవల్లి కొత్త మండల ఇంచార్జి తాసిల్దార్ నందిని తెలిపారు. ధరణి ఆపరేటర్‌గా ప్రవీణ్ కుమార్ పనిచేయనున్నారు.

# పారదర్శకమైన ఓటరు జాబితాను రూపొందించాం...

**అన్ని రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం... జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) తిరుపతి రావ్....**



సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) తిరుపతి రావ్

**వనపర్తి ప్రతినిధి,జనవరి 12,ప్రభాతవార్త :** పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా పారదర్శకమైన ఓటరు జాబితా ను రూపొందించడం జరుగుతుందని,రాజకీయ పార్టీల నేతలు సహకారం అందించాలని జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) తిరుపతి రావ్ అన్నారు.18 సంవత్సరములు పై బడిన ప్రతి ఒక్కరూ ఓటు హక్కు కోసం దరఖాస్తు చేరుకునేందుకు అవగాహన చేస్తున్నామని తెలిపారు.పూర్తి సమాచారం తో కూడిన ఓటరు జాబితా ను రూపొందించడం జరుగుతుందని తెలిపారు.నకిలి ఓట్లను గుర్తించి ఓటరు జాబితా లో నుండి తొలగించడం జరుగుతుందన్నారు.పార్లమెంట్ ఎన్నికల పోలింగ్ కు ముందు ఓటర్ పోల్ చిట్టీలను పంపిణీ చేయటం జరుగుతుందని తెలిపారు.ఎన్నికలలో పోటీ చేసే అభ్యర్థులు,అన్ని జాగ్రత్తలు తీసుకొని నామినేషన్ పత్రాలను సమర్పించాలని,అలాగే ఆయా రాజకీయ పార్టీలు సైతం వారి అభ్యర్థుల నామినేషన్ల సమర్పణ సందర్భంగా తీసుకోవాల్సిన జాగ్రత్తల పై ఒకటికి రెండుసార్లు ముందే తనిఖీ చేసుకొని నామినేషన్ల ప్రక్రియను సజావుగా నిర్వహించేందుకు సహకరించాలని కోరారు.శుక్రవారం ఆయన సమీకృత జిల్లా అధికారుల కార్యాలయంలోని సమావేశ మందిరంలో నామినేషన్ల ప్రక్రియ,వ్యయ నిర్వహణ,ఆక్సిలరీ పోలింగ్ కేంద్రాల ఏర్పాటు తదితర అంశాల పై అన్ని రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు.నామినేషన్ల దాఖలు సందర్భంగా తీసుకోవాల్సిన జాగ్రత్తల పై,ప్రొఫార్మాలు ఇతర పత్రాల సమర్పనపై జిల్లా అడిషనల్ కలెక్టర్ రాజకీయ పార్టీల ప్రతినిధులకు సవివరంగా తెలియజేశారు.అభ్యర్థులు,అలాగే రాజకీయ పార్టీలు సమర్పించే డిక్లరేషన్లు,ఇతర వివరాలను పార్టీలు వారి అభ్యర్థులకు సంబంధించిన క్రిమినల్ అంటిసిడేంట్స్ ప్రచురణ ఫారాల వివరాలు,సమర్పించాల్సిన సమయాల పై వివరంగా తెలియజేశారు.అంతేకాక మహబూబ్‌నగర్ జిల్లాలోని నాగర్ కర్నూల్ పార్లమెంట్ స్థానం పరిధిలో ఏర్పాటు చేయనున్న ఆక్సిలరీ పోలింగ్ కేంద్రాల వివరాలను తెలియజేశారు.పార్లమెంట్ ఎన్నికలు ప్రశాంతంగా నిర్వహించేందుకు అన్ని పార్టీలు సహకరించాలని మరోసారి ఆయన విజ్ఞప్తి చేశారు.వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు తదితరులు హాజరయ్యారు.

# పాత పథకాలకు పాతరేసి కొత్త పథకాల గురించి మాట్లాడం విడ్డూరం..

**కృష్ణాజలాలపై చౌరస్తాలో చర్చకు రెడీనా ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి**



లబ్దిదారులకు చెక్కులను పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే మేఘా రెడ్డి

**పెబ్బేరు,జనవరి 12,ప్రభాతవార్త :** మొన్నటిదాకా ప్రభుత్వ పాలనలో ఉన్న ప్రజాప్రతినిధులు పాత పథకాలకు పాతర వేసి నేడు కాంగ్రెస్ ప్రభుత్వం ప్రకటించిన ప్రభుత్వ పథకాలపై మాట్లాడడం విడ్డూరంగా ఉందని వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి విమర్శించా రు. మండల పరిషత్ కార్యాలయంలో శుక్రవారం ఏర్పాటు చేసిన కల్యాణలక్ష్మి,షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొని 114 మంది లబ్దిదారులకు చెక్కులను అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో కళ్యాణ లక్ష్మి చెక్కులు షాది ముబారక్ చెక్కులు పొందాలంటే నెలలు నెలలు ఎదురుచూడాల్సి పరిస్థితి దాపురించెదన్నారు.చెక్కులు తీసుకోవాలంటే లబ్దిదారులు పొద్దునే అన్ని పనులు వదులుకొని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ముందు పడిగాపులు కాసే దుస్థితి దాపునించెదని విమర్శించారు.ఇక నుంచి లబ్దిదారులకు అలాంటి పరిస్థితి లేకుండా ఏ మండలానికి చెందిన వారికి ఆ మండలంలోనే కళ్యాణ లక్ష్మి,షాదీ ముబారక్ చెక్కులను,పంపిణీ చేస్తామన్నారు.కృష్ణా నదిలోని నీళ్లను రైతులకు వదలవచ్చు కదా రైతుబంధు,రైతు భీమాలను అందించాలని మాజీ మంత్రి మాట్లాడటం హాస్యాస్పదంగా ఉందన్నారు.ప్రస్తుతం కృష్ణా నదిలో నీళ్లు లేవన్న విషయం తెలిసి అవగాహన లేకుండా మాట్లాడటం విడ్డురామన్నారు.ప్రతిపక్షంలో ఉన్నాం కదా ఏదైనా మాట్లాడొచ్చు అనుకుంటే పొరపాటని సూచించారు.పై విషయాల పై రైతుల సమక్షంలో పెబ్బేరు చౌరస్తాలో చర్చకు సిద్ధమాని సవాలు విసిరారు.మీ ప్రభుత్వ హయాలంలో నిరుద్యోగ భృతి,57 సంవత్సరాలకు పెన్షన్,రైతు రుణమాఫీ,దళితులకు మూడెకరాల భూమి,దళిత బంధు,బీసీ బంధు లాంటి పథకాలను అమలు చేయకుండా ప్రజలను ఇబ్బందులకు గురి చేసిన బీఆర్ఎస్ నాయకులు ముందు ప్రజలకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు.కాంగ్రెస్ ప్రభుత్వం ప్రకటించిన ఆరు గ్యారెంటీలలో రెండు గ్యారెంటీలను ఇప్పటికే అమలు చేశామన్నారు.మహిళలకు సంబంధించిన మరో గ్యారెంటీ పథకాన్ని అమలు చేయబోతున్నామని హామీలు ఇచ్చి కాలయాపన చేసే పార్టీ కాంగ్రెస్ పార్టీ కాదన్నారు.ఈ కార్యక్రమంలో ఎంపీపీ శైలజ,జెడ్పిటిసి పద్మా,మున్సిపల్ చైర్ పర్సన్ కరుణా శ్రీ తహసిల్దార్,ఎంపీడీవో,సర్పంచులు,ఎంపిటిసిలు,కౌన్సిలర్లు,నాయకులు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ కార్యాలయాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే..



గోపన్‌పల్లిలో పార్టీ కార్యాలయాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే

**దేవరకద్ర,జనవరి 12 ప్రభాతవార్త:** దేవరకద్ర మండలం గోపన్‌పల్లిలో శుక్రవారం కాంగ్రెస్ పార్టీ కార్యాలయాన్ని ఎమ్మెల్యే జి. మదుసూధన్‌రెడ్డి ప్రారంభించారు. గ్రామ యూత్ నాయకుడు శ్రీకాంత్‌రెడ్డి ఈ కార్యాలయాన్ని ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా గ్రామానికి వచ్చిన ఎమ్మెల్యేకు ఘనంగా సన్మానించారు.ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని ఎమ్మెల్యే సన్మానిస్తున్న ఫోటోను శ్రీకాంత్‌రెడ్డి ఎమ్మెల్యేకు అందజేశారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ ఆర్గనైజింగ్ కార్యదర్శి అరవింద్‌కుమార్‌రెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు అంజిల్‌రెడ్డి,నాయకులు ఆదిహన్మంత్‌రెడ్డి,రాఘవేందర్‌రెడ్డి, సురేందర్‌రెడ్డి,రాంబాబు,బుచ్చన్న తదితరులు పాల్గొన్నారు.



గోపన్‌పల్లిలో ఎమ్మెల్యేను సన్మానిస్తున్న సురేందర్‌రెడ్డి

**ఉచిత మెడికల్ క్యాంపును ప్రారంభించిన ఎమ్మెల్యే**

దేవరకద్ర మండలం గోపన్‌పల్లిలో శుక్రవారం గ్రామ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు సురేందర్‌రెడ్డి స్వామి వివివేకానంద జయంతి సందర్భంగా తన తల్లితండ్రుల జ్ఞాపకార్థం ఏర్పాటుచేసిన ఉచిత మెడికల్ క్యాంపును ఎమ్మెల్యే జి. మధుసూధన్‌రెడ్డి ప్రారంభించారు.ఈ సందర్భంగా సురేందర్‌రెడ్డిని ఎమ్మెల్యే అభినందించారు.ఉచిత మెడికల్ క్యాంపును గ్రామస్థులు సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే సూచించారు.అలాగే ఈ నెల 14 నుంచి రాహుల్‌గాంధీ భారత్ జోడోయాత్ర న్యాయ్ యాత్ర పురస్కరించుకొని యాత్ర పోస్టర్‌ను ఎమ్మెల్యే స్వయంగా తన కారుకి అతికించి మద్దతు పలికారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యేకు సురేందర్‌రెడ్డి ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో ఉచితమెడికల్‌క్యాంపు నిర్వహకుడు సురేందర్‌రెడ్డితోపాటు టీపీసీసీ ఆర్గనైజింగ్ కార్యదర్శి అరవింద్‌కుమార్‌రెడ్డి,మండల పార్టీ అధ్యక్షుడు అంజిల్‌రెడ్డి,నాయకులు ఆదిహన్మంత్‌రెడ్డి,రాఘవేందర్‌రెడ్డి,రాంబాబు,బుచ్చన్న,గ్రామా పార్టీ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

# దేవరకద్రలో ఘనంగా వాసవిమాత పల్లకిసేవ..

**- అలంకరణలో దర్శనమిచ్చిన అమ్మవారు**



**దేవరకద్ర,జనవరి 12 ప్రభాతవార్త:** దేవరకద్రలోని శ్రీ వాసవి కన్యకాపరమేశ్వరి అమ్మవారి దేవస్థానంలో శుక్రవారం అమ్మవారి పల్లకిసేవ కార్యక్రమాన్ని అత్యంత ఘనంగా నిర్వహించారు. ప్రతి శుక్రవారం అమ్మవారి పల్లకిసేవ కార్యక్రమాన్ని నిర్వహిస్తారు. అందులో భాగంగానే ఈ పవిత్ర కార్యక్రమాన్ని నిర్వహించారు. శ్రావణమాసం తొలి శుక్రవారం సందర్భంగా ఈ పూజలు నిర్వహించారు.అలాగే అమ్మవారికి అభిషేక కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా అమ్మవారిని పల్లకిలో తీసుకొని దేవస్థానం చుట్టూ ప్రదిక్షణలు నిర్వహించారు. పురోహితుల వేధమంత్రాలు,భక్తుల హరినామశ్చరణల మధ్య ఈ సేవ ముందుకు కదిలింది. అనంతరం అమ్మవారికి ప్రత్యేక అభిషేకాలు,అర్చనలు తదితర పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వాసవిమాత అమ్మవారు భక్తులకు అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. స్థానిక ఆర్యవైశ్యసంఘం అధ్వర్యంలో భక్తులకు అల్పాహారం ఏర్పాటు చేశారు.

**ఘనంగా కుంకుమార్చన..**దేవస్థానంలో శ్రీ చక్రాలతో అమ్మవారికి కుంకుమార్చన పూజా కార్యక్రమాన్ని నిర్వహించారు. అలితా సహస్రనామపారాయణం కార్యక్రమాన్ని కూడ నిర్వహించారు. పంచామతాలతో అమ్మవారికి ప్రత్యేక అభిషేక పూజ నిర్వహించారు.మహామంగళహారతి,ప్రసాదవితరణ తదితర కార్యక్రమాలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం కమిటీ అధ్యక్షుడు కల్వకన్నయ్యశెట్టి,మహిళాసంఘం అధ్యక్షురాలు గుద్దేటి మంజులరాణి, జిల్లా విశ్వహిందూ పరిషత్ అధ్యక్షుడు గుద్దేటి చంద్రయ్యలతో పాటు స్థానిక ఆర్యవైశ్యులు అధికసంఖ్యలో పాల్గొన్నారు.

## పేద ప్రజలు కేంద్ర ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి : బీజేపీ పట్టణ అధ్యక్షులు బచ్చు రాము



వికసిత్ భారత సంకల్పయాత్ర క్యాలెండర్ ను విడుదల బీజేపీ పట్టణ అధ్యక్షులు బచ్చు రాము

**వనపర్తి టౌన్,జనవరి 12,ప్రభాతవార్త :** పేద ప్రజలు కేంద్ర ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని బీజేపీ పట్టణ అధ్యక్షులు బచ్చు రాము కోరారు. శుక్రవారం వనపర్తి జిల్లా కేంద్రంలోని కన్యకా పరమేశ్వరి ఆలయంలో వికసిత్ భారత సంకల్పయాత్ర క్యాలెండర్ ను బీజేపీ పట్టణ అధ్యక్షులు బచ్చు రాము విడుదల చేసారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం పేద ప్రజల సంక్షేమం కోసం అమలు చేస్తున్న పథకాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు.ఆయుష్మాన్ భారత్ పథకం ద్వారా ప్రభుత్వ ఆసుపత్రుల్లో ఐతు లక్షల రూపాయల వరకు ఉచిత వైద్యం,అవాస్ యోజన ద్వారా ఇంటి నిర్మాణం కోసం మూడు లక్షల రూపాయల రుణం,ఉజ్వల పథకం ద్వారా ఉచిత గ్యాస్ కనెక్షన్,పేద ప్రజల కడుపు నింపేందుకు 5 కేజీల బియ్యం,సాంప్రదాయకుల వృత్తులను ప్రోత్సహించేందుకు విశ్వకర్మ పథకం ద్వారా శిక్షణ మరియు బ్యాంకు రుణాలు కల్పించడం,వంటి అనేక పథకాలను అమలు చేస్తున్నారని తెలిపారు.వనపర్తి జిల్లా కు రైల్వే లైన్ మంజూరు చేసి,సర్వే కోసం నిధులు కూడా నిధులు కేటాయించారని,సోమశీల బ్రిడ్జ్ కు 2000 కోట్లు కేటాయించి పనులు కూడా ప్రారంభమయ్యాయని పేర్కొన్నారు. వాసవి మాత కన్యకా పరమేశ్వరి ఆలయంలో వనపర్తి బిజెపి పట్టణ అధ్యక్షులు బచ్చు రాము ఆధ్వర్యంలో నరేంద్ర మోడీ వికసిత్ సంకల్ప యాత్ర నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ.ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు గూడూరు యాదగిరి, పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు దేవరాజు,యువజన ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు బచ్చు వెంకటేష్,ఆర్యవైశ్య మహిళా విభాగం అధ్యక్షురాలు భాగ్యలక్ష్మి,ఆర్యవైశ్య సంఘం నాయకులు,మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## 90 శాతం పూర్తికా వచ్చిన ప్రజాపాలన దరఖాస్తులు:ఎంపీడీవో కథలప్ప



ప్రజాపాలన దరఖాస్తులను కంప్యూటర్లో ఫీడింగ్ చేస్తున్న సిబ్బంది పరిశీలిస్తున్న ఎంపీడీవో

**వీపనగండ్ల,జనవరి 12,ప్రభాతవార్త :** వీపనగండ్ల మండలంలోని ఇటీవల వచ్చిన ప్రజాపాలన దరఖాస్తులు కంప్యూటర్లో ఫీడింగ్ చేయడం 90 శాతం పూర్తి కావచ్చిందని ఎంపీడీవో కథలప్ప శుక్రవారం నాడు తెలియజేశారు.ఆయన ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రజా పాలన దరఖాస్తులో మొత్తం మండల వ్యాప్తంగా 14 గ్రామ పంచాయతీలు ఉండగా వాటి నుండి 8027 దరఖాస్తులు రావడం జరిగిందని ఆయన తెలిపారు.ప్రజలు ఎక్కువగా పింఛన్లు ఇండ్లు రేషన్ కార్డులు అంశాలపై ఎక్కువగా దరఖాస్తు చేయడం జరిగిందని వాటిని త్వరితగతిన స్థానిక పంచాయతీ కార్యదర్శులు మరియు రెవెన్యూ సిబ్బంది కలిసి కంప్యూటర్ లో ఫీడ్ చేయడం జరుగుతుందని ఆయన తెలిపారు.ఇవి సంక్రాంతి అనంతరం పూర్తి చేయడం జరుగుతందని ఆయన ఈ సందర్భంగా తెలిపారు.పండుగ సందర్భంగా మూడు రోజులు సెలవు రావడం కారణంగా కొద్దిగా అలస్యమై అవకాశం ఉందని ఆయన తెలిపారు.మిగతా 10 శాతం దరఖాస్తులను పూర్తి చేసి ప్రభుత్వానికి ఇవ్వడం జరుగుతుందని ఆయన ఈ సందర్భంగా తెలిపారు.

## మృతుడి కుటుంబసభ్యులకు ఎమ్మెల్యే పరామర్శ



**దేవరకద్ర,జనవరి 12 ప్రభాతవార్త:** దేవరకద్రలో మృతి చెందిన ప్రముఖ వ్యాపారవేత్త కృష్ణయ్య గుప్త కుటుంబసభ్యులను శుక్రవారం ఎమ్మెల్యే జి. మధుసూధన్ రెడ్డి పరామర్శించారు. అనారోగ్యంతో ఈ నెల 11న హైద్రాబాద్‌లో చికిత్స పొందుతూ కృష్ణయ్యగుప్త మృతి చెందారు.ఈ విషయం తెలుసుకొన్న ఎమ్మెల్యే దేవరకద్రకు వచ్చి మృతుడి కుటుంబసభ్యులను పరామర్శించారు.మృతుడి పార్థీవదేహం పై పూలమాల వేసి నివాళులు అర్పించారు.ఈ కార్యక్రమంలో టీపీసీసీ ఆర్గనైజింగ్ కార్యదర్శి అరవింద్‌కుమార్‌రెడ్డి,మండల పార్టీ అధ్యక్షుడు అంజిలరెడ్డి,నాయకులు ఆదిహన్మంత్‌రెడ్డి,రాఘవేందర్‌రెడ్డి,పట్టణ పార్టీ నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా స్వామి వివేకానంద జయంతి



**వీపనగండ్ల,జనవరి 12,ప్రభాతవార్త:** మండలంలోని కల్వరాల గ్రామంలో స్వామి వివేకానంద యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో స్వామి వివే కానంద 161వ జయంతి ఘనంగా నిర్వహించడం జరిగింది.ఈసందర్భంగా వివేకానంద వ్యవస్థాపక అధ్యక్షుడు పోచమోని శివ శంకర్ మా ట్లాడుతూ స్వామి వివేకానంద ఆచరించినటువంటి విధానంలో మనం కొనసాగాలని ఆయన చెప్పినటువంటి విషయాలను కొంతైనా మనం ఆచరించినప్పుడే సమాజానికి మనం మేలు చేసే వాళ్ళం అవుతాం అని ఈ సందర్భంగా తెలిపారు.ఈ కార్యక్రమంలో జెడ్పి. హెచ్.ఎస్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు దశరత రెడ్డి,వెంకట నరసింహ యాదవ్,బాలు,లక్ష్మయ్య,రాజా,రమేష్,శ్రీను, ఎల్లయ్య,కురుమయ్య,రామకృష్ణ,ఆనంద్,సంజయ్,చందు తదితరులు పాల్గొన్నారు.

## మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో స్వామి వివేకానంద జయంతి

**వనపర్తి టౌన్,జనవరి 12,ప్రభాతవార్త :** వనపర్తి జిల్లాలోనూ మహిళా శిశు సంక్షేమశాఖ పరిధిలో ఉన్న బాలసదనంలో స్వామి వివేకా నంద జయంతిని పురస్కరించుకొని కార్యక్ర మం,నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథి గా జిల్లా సంక్షేమ అధికారి శ్రీరామ మహేశ్వరి రెడ్డి హాజరై మాట్లాడుతూ నేటి యువత శారీరకంగా మానసికంగా బలవంతులై ఉండి జాతీయ సమైక్యతను కాపాడడానికి అందరూ సంసిద్ధం కావాల్సిన అవసరం ఎంతైనా ఉందని తెలియజే శారు.దానితోపాటు మన దేశం యొక్క ఔన్నత్యాన్ని హిమాలయాల ఉన్నతంగా నిలబెట్టిన గొప్ప దేశభక్తి స్వామి వివేకానందుడు అన్నారు. ఆయన యొక్క సూక్తులు మనకు ఎంత ఉత్తేజాన్ని నింపి మనము కూ డా మన రంగాల లో ఉన్నత స్థితికి చేరుకోవాలని బాలికలు ఆయన ఆదర్శంగా తీసుకొని ముందుకు సాగాలని తెలియజేశారు.కార్యక్రమంలో డిసిపిఓ రాంబాబు సూపర్డెంట్ లక్ష్మీ రేణుక సంతోషం సైదమ్మ విద్యార్థులు పాల్గొన్నారు.

## స్వామి వివేకానంద యువతకు స్ఫూర్తిదాయకం..

**అలంపూరు ఎమ్మెల్యే విజయుడు**



**అలంపూరు జనవరి 12, ప్రభాతవార్త:** స్వామి వివేకానందుడు యువతకు ఎంతో స్ఫూర్తిదాయకమని అలంపూర్ ఎమ్మెల్యే విజయుడు అన్నారు. శుక్రవారం వివేకానందుని జయంతిని పురస్కరించుకుని పుల్లూరు గ్రామంలోని వివేకానంద యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన జయంతి ఉత్సవాల్లో ఎమ్మెల్యే పాల్గొన్నారు. ముందుగా వివేకానందుని విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ జాతీయ యువజన దినోత్సవాన్ని పురస్కరించుకుని యువతను ఉద్దేశించి ఆనాడే వివేకానందుడు లేవండి, మేల్కొనండి ఉన్నత లక్ష్యాన్ని సాధించాడని యువతకు దిశ నిర్దేశాన్ని సూచించిన భారతదేశ ముద్దుబిడ్డ అని ఎమ్మెల్యే కొనియాడారు. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ చైర్మన్ గజేందర్ రెడ్డి, నాయకులు పరమేశ్వర్ రెడ్డి , రఘురెడ్డి, మద్దిలేటి యూత్ సభ్యులు జగదీష్ , అంజి తదితరులు పాల్గొన్నారు. రైతు భీమా చెక్కు అందజేత అలంపూరు మండల పరిధిలోని బుక్కాపురం గ్రామానికి చెందిన దేవమ్మ భర్త ఇటీవలే అనారోగ్యంతో మృతి చెందారు. శుక్రవారం బాధిత కుటుంబాన్ని ఎమ్మెల్యే విజయుడు పరామర్శించారు. అనంతరం ప్రభుత్వం నుండి మంజూరైనా రూ.5లక్షల రైతు భీమా చెక్కును ఆ కుటుంబానికి అందజేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

## అయోధ్య రాముని అక్షితల వితరణ



**వంగూరు, జనవరి 12 ప్రభాతవార్త:** రామనామస్మరణతో ఊరూరా తిరుగుతూ అయోధ్యలో ఈ నెల 22న ప్రతిష్టాపన చేయనున్న శ్రీ సీతారామ చంద్రస్వామి మూల విగ్రహాలు, ఆలయ ప్రారంభోత్సవాన్ని పురస్కరించుకొని ప్రతి గ్రామంలోని ప్రతి ఇంటికి రామచంద్రస్వామి అక్షింతలను చేరవేర్చే విధంగా ప్రణాళికలు సిద్ధం చేశారు. అందులో భాగంగానే వంగూరు మండల కేంద్రంలోశుక్రవారం శ్రీ గెల్వాలాంబ మాత ఆంజనేయస్వామి ఆలయాల్లో అయోధ్య నుంచి వచ్చిన అక్షింతలకు పూజలు నిర్వహించి గ్రామంలోని పురవీధుల గుండా తిరుగుతూ ప్రజలకు అక్షింతలను పంపిణీ చేశారు. అక్షింతలతో గ్రామంలోని పురవీధుల గుండా పర్యటిస్తున్న సభ్యులకు గ్రామంలోని మహిళలు హారతులతో స్వాగతం పలికి అక్షింతలను అందుకున్నారు. కార్యక్రమంలో గ్రామస్తులు, భజన బృందం తదితరులు ఉన్నారు.

## ఎమ్మెల్యేకు ఆర్టీసీ కార్మికుల సన్మానం



**అచ్చంపేట, జనవరి 12 ప్రభాతవార్త:** అచ్చంపేట పట్టణంలో శుక్రవారం ఆర్టీసీ కార్మికులు ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణను పూలమాలలు, శాలు వాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆర్టీసీ కార్మికులు ఎమ్మె ల్యే దృష్టికి కొన్ని సమస్యలను తీసుకొచ్చారు. ఆర్టీసీ కార్మికుల స్థితిగతులను, ఆర్థిక స్థోమతలను అర్థం చేసుకొని నూతనంగా ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వంలో ఆర్టీసీ కార్మికులకు ఇందిరమ్మ ఇండ్లు ఇచ్చి ఆదుకోవాలని కోరడంతో ఎమ్మెల్యే స్పందించి అందరికి అందే విధంగా చూస్తానని హామీ ఇచ్చారు. డిపో పరిధిలో ఉన్నటువంటి ఆర్టీసీ స్థలంలో ప్లాట్లను ఏర్పాటు చేసి ఆర్టీసీ కాలనీ ఏర్పాటు చేసి ప్రతి కార్మికుడికి ప్రభుత్వం నుంచి ఇందిరమ్మ ఇండ్లను ఏర్పాటు చేసి ప్రత్యేక కాలనీ ఏర్పాటు చేసేందుకు కృషి చేస్తానన్నారు. అచ్చంపేట డిపోకు మంత్రి సహకారంతో 20 కొత్త పల్లె వెలుగు బస్సులు వచ్చే విధంగా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ప్రతి ఒక్కరికి ప్రభుత్వం నుంచి అందే సహాయ సహకారాలు, సంక్షేమ పథకాలు అందే విధంగా ప్రభుత్వం చొరవ తీసుకుంటుందన్నారు. సన్మానించిన వారిలో ఆర్టీసీ కార్మికులు ఉన్నారు.

## నిరుపేద యువతి పెళ్లికి అండగా నిలిచిన మైనార్టీ పెద్దలు



నూతన వరుదు ఖాజాను ఆశీర్వదిస్తున్న ఎమ్మెల్సీ

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, జనవరి12 ప్రభాతవార్త:** నాగర్‌కర్నూల్ జిల్లా కేంద్రానికి చెందిన నిరుపేద ముస్లిం యువతీ వివాహానికి ముందుండి ముస్లిం పెద్దలు, మైనార్టీ కాంగ్రెస్ నాయకులు శుక్రవారం వివాహం జరిపించారు. నాగర్‌కర్నూల్ జిల్లా కేంద్రంలోని 15వ వార్డుకు చెందిన నిరుపేద అయిన ఖలీల్ కుమార్తె వివాహం పట్టణానికి చెందిన ఖాజా అనే యుకు వడితో నిశ్చయమైంది. నిరుపేద అయిన సలీం కాంగ్రెస్ పార్టీ మైనార్టీ నాయ కులు, ముస్లిం మత పెద్దలైన హబీబ్‌ఖాన్, హబీబ్ ఉర్ రహ్మాన్, మహమ్మ ద్‌గౌస్‌లను సంప్రదించారు. దీంతో సామాజిక బాధ్యతగా భావించి వారు ముందుండి వివాహాన్ని ముస్లిం సంప్రదాయ బద్దంగా స్థానిక ఖమర్ ఉన్నిసా మస్జీద్‌లో వివాహం జరిపించారు. అనంతరం బాబు జగ్జీవన్‌రామ్ భవ నంలో అతిథులకు విందులను ఏర్పాటు చేశారు. దంపతులను ఎమ్మెల్సీ కూచకుళ్ల దామోదర్‌రెడ్డి ఆశీర్వదించి పెళ్లికి ఆదర్శంగా నిలిచిన ప్రతి ఒక్కరిని అభినందించారు. కార్యక్రమంలో పలువురు నాయకులు ఉన్నారు.

## విజయవంతమైన రక్తదాన శిబిరం



**బిజినేపల్లి, జనవరి 12 ప్రభాతవార్త:** గంగారం గ్రామంలో శుక్రవారం స్వామి వివేకానంద జయంతి సందర్భంగా రెడ్‌క్రాస్, సోషల్ రెస్పాన్సిబిలిటి అసోసి యేషన్ ఆధ్వర్యంలో స్వచ్ఛంద రక్తదాన శిబిరం, వృద్ధులకు సంచార వైద్య సేవలు అందించారు. ఈ సందర్భంగా జిల్లా రెడ్‌క్రాస్ సెక్రెటరీ రమేష్‌రెడ్డి మాట్లాడుతూ గంగారం గ్రామంలోని సోషల్ రెస్పాన్సిబిలిటి అసోసియేషన్ సభ్యులు రమేష్, లక్ష్మణ్‌లు ఏర్పాటు చేసిన ఈ స్వచ్ఛంద రక్తదాన శిబిరంలో యువత స్వచ్ఛందంగా ముందుకు రావడం అభినందనీయమని చెప్పారు. అత్యవసర పరిస్థితుల్లో ప్రాణాపాయ స్థితిలో ఉన్నవారికి, ప్రసూతి సమ యంలో రక్తం తక్కువగా ఉన్నవారికి రక్తం కొరత లేకుండా చూడాలని కోరారు. ఇలాంటి సేవాభావం కలిగిన యువత స్వచ్ఛందంగా ముందుకు వచ్చి రక్తం కొరత లేకుండా చూడాలని ఆయన కోరారు. కార్యక్రమంలో 56 మంది యువత రక్తదానం చేశారు. లట్టుపల్లి వైద్యాధికారి డా. శ్రీకాంత్ రక్త దానం చేశారు. గంగారం గ్రామంలో నిర్వహించిన సంచార వైద్య శిబిరానికి 62 మంది వృద్ధులకు రక్త, మూత్ర పరీక్షలు నిర్వహించి ఉచిత మందులు అందించారు. కార్యక్రమంలో యూత్ రెడ్‌క్రాస్ జిల్లా కన్వీనర్ డి. కుమార్, అసోసియేషన్ సభ్యులురమేష్, లక్ష్మణ్, హరీశ్వర్‌రెడ్డి, వైద్యఅధికారియూసుఫ్ నవీద్, ఎంఎం హెచ్‌ఈఓ శ్రీధర, రెడ్‌క్రాస్‌సభ్యులు కృష్ణారావు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## ఆసుపత్రి సేవలు సద్వినియోగం చేసుకోండి



ల్యాప్రోస్కోపిక్ యూనిట్‌ను ప్రారంభిస్తున్న దృశ్యం

**నారాయణపేట ప్రతినిధి, జనవరి12 ప్రభాత వార్త:** ప్రజలు ప్రభుత్వాసుపత్రి సేవలు సద్వినియోగం చేసుకోవాలని నారాయణపేట ఎమ్మెల్యే చిట్టెం పర్ణికారెడ్డి తెలిపారు. శుక్రవారం ప్రభుత్వ ఆసుపత్రిలో జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్షతో కలిసి ల్యాప్రోస్కోపిక్ యూనిట్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆసుపత్రి సేవలను వారు తెలుసుకున్నారు. ప్రజలు ప్రభుత్వ వైద్యంపై నమ్మకంతో ఆసుపత్రికి వస్తారని వారికి విరివిగా సేవలందించాలని ఎమ్మెల్యే తెలిపారు. జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష మాట్లాడుతూ ప్రభుత్వం పేదలకు ఉచితంగా వైద్యం అందించేందుకు అన్ని రకాల వసతులు కల్పించడం జరిగిందని ప్రభుత్వ ఆసుపత్రులను వినియోగించుకోవాలని కోరారు. కార్యక్రమంలో ఆసుపత్రి సూపరింటెండెంట్ వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## గ్రామాలలో సిసి కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలి



**నారాయణపేట ప్రతినిధి, జనవరి 12 ప్రభాతవార్త :** ఉట్కూర్ మండలం, మల్లేపల్లి గ్రామంలో పోలీస్ కళాబృందం ఆధ్వర్యంలో గ్రామ ప్రజలకు సైబర్ నేరాలు, మత్తు పదార్థాల వల్ల జరిగే అనర్థాల గురించి, అంటరానితనం, మూఢ నమ్మకాలు, బాల్య వివాహాలు, షీటీమ్స్, ట్రాఫిక్ చట్టాలు, సిసి కెమెరాలపై మాటల ద్వారా పాటల రూపంలో అవగాహన కార్యక్రమం నిర్వ హించారు. ఈ సందర్భంగా కళాబృందం సభ్యులు సురేందర్‌గౌడ్ మాట్లా దుతూ గ్రామాలలో దొంగతనాల నిర్మూలన గురించి ప్రజలు సిసి కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. సిసి కెమెరాలు ఏర్పాటు చేసుకోవడం వల్ల దొంగతనాలు చేయడానికి భయపడతారని అలాగే గ్రామాలలో అసం ఘటిత కార్యక్రమాలు నివారించడానికి అవకాశం ఉంటుందని ప్రజలకు అవగాహన కల్పించారు. అదేవిధంగా సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని సైబర్ నేరగాళ్లు చూపే మోసపూరిత ఆశలకు గురి కాకుండా తస్మాత్ జాగ్రత్త పడాలని తెలిపారు. సైబర్ నేరాలకు గురైతే వెంటనే 1930 టోల్‌ఫ్రీ నంబర్‌కి లేదా డయల్ 100కి కాల్‌చేసి సమాచారం ఇవ్వాలని తెలి పారు. కార్యక్రమంలో గ్రామ ప్రజలు, గ్రామ పెద్దలు, కళాబృందం సభ్యులు సురేందం గౌడ్, శేఖర్, లింగన్న పాల్గొన్నారు.

# ఘనంగా స్వామి వివేకానంద జయంతి వేడుకలు

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, జనవరి 12 ప్రభాతవార్త:** యువతకు స్వామి వివేకానందుని ఆలోచనలు, ఆశయాలు స్ఫూర్తిదాయకమని ఎమ్మెల్యే కూచకుళ్ల రాజేష్‌రెడ్డి అన్నారు. స్వామి వివేకానంద జయంతి ఉత్సవాలను పురస్కరించుకొని రాంనగర్ వద్ద స్వామి వివేకానంద విగ్రహానికి ఎమ్మెల్యే రాజేష్‌రెడ్డి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అదే విధంగా జిల్లా యువజన మరియు క్రీడల శాఖ ఆధ్వర్యంలో స్వామి వివేకానంద జయంతి ఉత్సవాలను పురస్కరించుకొని పంచగవ్య విద్యాపీఠం డైరెక్టర్ ప్రొ.ప్రసాద్ ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ వివేకానందుని జీవితం యువతకు స్ఫూర్తిదాయకమని, ఆయన జీవన శైలి మనకెన్నో జీవిత పాఠాలు నేర్పిస్తుందన్నారు. అనుకూల పరిస్థితులను ధైర్యంగా ఎదుర్కొని విజయం ఎలా సాధించాలో ఆయన జీవన విధానం నేర్పిస్తుందన్నారు. యువత తమ శక్తిని నిర్వీర్యం చేసుకోకుండా సన్మార్గంలో పయనించి దేశ అభ్యున్నతికి దోహద పడాలని ఆయన అన్నారు. స్వామి వివేకానంద జయంతి ఉత్సవాలను పురస్కరించుకొని రాష్ట్ర స్థాయిలో పాటలు, వక్తృత్వ పోటీల్లో విజేతలుగా నిలిచిన విద్యార్థులకు ప్రశంస పత్రాలను డీఈఓ అందించారు. కార్య క్రమంలో డీఆర్డీఏ పీడీ నర్సింగరావు, జిల్లా భూగర్భజల వనరుల శాఖ అధికారి రమాదేవి, జిల్లా విద్యాశాఖ అధికారి డాక్టర్ గోవిందరాజులు, జిల్లా అడ్మినిస్ట్రేటివ్ అధికారిచంద్రశేఖర్, అధికారులు సీతారాం, కృష్ణ తదితరులు ఉన్నారు.

**వనపర్తి ప్రతినిధి, జనవరి 12, ప్రభాతవార్త:** భారతీయులందరికి స్వామి వివేకానంద ఆదర్శకంగా నిలిచాడని జిల్లా కలెక్టర్ తేజస్ నంద లాల్ పవార్ అన్నారు. స్వామి వివేకానంద జయంతిని పురస్కరించుకుని జిల్లా హిందూ వాహిని ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన స్వామి వివేకానంద విగ్రహానికి జిల్లా పరిషత్తు చైర్మన్‌ఆర్ లోక్‌నాథ్‌రెడ్డి, అదనపు కలెక్టర్ సంచిత్ గంగ్వార్ (లోకల్ బాడీస్) తో కలసి కలెక్టర్ ప్రత్యేక కార్యక్రమంలో పాల్గొన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని స్వామి వివేకానంద చౌరస్తా ఆవరణలోని స్వామి వివేకానంద విగ్రహానికి వారు పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ జీవితంలో సాహొసపేతంగా ఉండాలని తెలిపారు. నా సొంతం అనే భావన కాకుండా మనం అనే కలిగి ఉండాలని తెలిపారు. ప్రజల కోసం మంచి చేయాలనే లక్ష్యము చేసుకొని మార్గదర్శకులుగా ముందుకు సాగాలని చెప్పారు. నేటి యువతే భావి భారత సంపదగా ఉండాలనే నేడు నేషనల్ యూత్ డేగా వేడుకలు జరుపుకోవడం అభినందనీమని అందరికి శుభాకాంక్షలు తెలిపారు. భారతీయులకు దిశ, దశ నిర్దేశం చేసిన స్వామి వివేకానంద చిరస్మరణీయునిగా గుర్తు పెట్టుకోవాల్సిన అవసరం ఉందని చెప్పారు. భారతదేశ అభివృద్ధికి యువతీ, యువకులు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ జిల్లా పరిషత్తు చైర్మన్ ఆర్ లోక్ హిందూ వాహిని ఆర్గనైజేషన్ వనపర్తి జిల్లా కన్వీనర్ అరుణ్ గౌడ్, మహిళ విభాగంకన్వీనర్ మమత కార్యకర్తలు నంద, హర్ష, వినయ్ తదితరులు పాల్గొన్నారు.

**కల్వకుర్తి, జనవరి 12 ప్రభాతవార్త:** దేశం గర్వించే గొప్ప నవయుగ ఆధ్యాత్మికవేత్త స్వామి వివేకానందఅని ప్రముఖ వ్యాపారవేత్త, లయన్స్ క్లబ్ పాస్ట్ డిస్ట్రిక్ట్ గవర్నర్ జూలూరి రమేష్‌బాబుఅన్నారు. శుక్ర వారం కల్వకుర్తి పట్టణంలోని పాలమూరు చౌరస్తాలో కల్వకుర్తి లయన్స్‌క్లబ్ అధ్యక్షులు కలిమిచెర్ల రమేష్ ఆధ్వర్యంలో స్వామి వివేకా నంద జయంతి వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి జూలూరి రమేష్‌బాబుతో పాటు లయన్స్‌క్లబ్ సభ్యులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా జూలూరి రమేష్‌బాబు మాట్లాడుతూ స్వామి వివేకానందుడు ప్రపంచ దేశాలను భారత దేశ యువశక్తిని పరిచయం చేసిన గొప్ప అధ్యాత్మిక వేత్త అని వారన్నారు. యువకుల్లో దాగి ఉన్న శక్తికి ప్రేరణ కల్పించిన గొప్ప జ్ఞాన యోధుడు స్వామి వివేకానంద అని కొనియాడారు. కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి చిగుళ్లపల్లి శ్రీధర్, లయన్ సభ్యులు దుగ్గి వెంకటేష్, గుబ్బ కిషన్, పూరి రమేష్, రవిగౌడ్, వీరబొమ్ము శ్యాం, దారమోని గణేష్, కుడుముల సురేందర్‌రెడ్డి, పవన్, సతీష్, గుప్త ఉన్నారు.

**చిన్నచింతకుంట, జనవరి 12 ప్రభాతవార్త:** భారతదేశ ఔన్నత్యాన్ని ప్రపంచదేశాలకు చాటి చెప్పిన మహోన్నత వ్యక్తి స్వామి వివేకానందుడు అని స్థానిక ఎమ్మెల్యే జి. మధుసూదన్‌రెడ్డి తెలిపారు. శుక్రవారం స్వామి వివేకానంద జయంతి సందర్భంగా మండల పరిధిలోని నెల్లికొండి గ్రామంలో స్వామి వివేకానంద విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువతకు స్ఫూర్తిగా వివేకానందుడు నిలుస్తాడన్నారు. నేటియువత వివేకానందున్ని ఆదర్శంగా తీసుకుని గ్రామ అభివృద్ధిలో భాగస్వాములు కావాలని ఆయన పిలుపునిచ్చారు. ఇప్పటి నుంచే యువత జాతీయ భావాలతో దేశభక్తి కలిగి ఉండాలని ఆయన కోరారు. మానసిక ఉల్లాసానికి క్రీడలు ఎంతో దోహదపడతాయని ఎమ్మెల్యే మధుసూదన్‌రెడ్డి అన్నారు. నెల్లికొండి గ్రామంలో స్వర్గీయ సల్గుటి రాహుల్‌రెడ్డి స్మారక క్రికెట్ పోటీలను ఆయన ప్రారంభించి మాట్లాడుతూ క్రీడలు శరీర దారుఢ్యాన్ని పెంచుతాయని, ప్రతి ఒక్కరు క్రీడలపై మక్కువ పెంచుకోవాలని ఆయన సూచించారు. క్రీడాపోటీల్లో క్రీడాకా రులు స్నేహపూర్వకంగా ఆడాలన్నారు. క్రీడల్లో క్రీడాకారులు ఐకమ త్యంతో ఆడినప్పుడే విజయం సాధిస్తారని ఆయన తెలిపారు. తన కుమారుడి పేరిట క్రీడా పోటీలను నిర్వహించడం అభినందనీయమని గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కృష్ణకుమార్ రెడ్డిని ఎమ్మెల్యే అభినం దించారు. అంతకు ముందుఎమ్మెల్యే బ్యాట్‌పటినక్రికెట్ ఆడుతూ క్రీడాకారులను ఉత్సాహపరిచారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ వెంకటేష్ యాదవ్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు నరెందర్‌రెడ్డి, విండో చైర్మన్ సురేందర్‌రెడ్డి, ఆయా గ్రామాల పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

**భూత్పూర్, జనవరి12, ప్రభాతవార్త:** స్వామి వివేకానందుని స్ఫూర్తి, ఆయన దేశ యువతకు ప్రభోదించిన సూక్తుల్ని యువత ఆదర్శంగా తీసుకుని, వాటిని జీవితంలో అనువయింప చేసుకుని విజయ పంతాన ముందుకు సాగాలని భూత్పూర్ మున్సిపల్ చైర్మన్ సత్తూర్ బస్వ రాజ్‌గౌడ్ యువతకు పిలుపునిచ్చారు. శుక్రవారం స్వామి వివేకానందుని 162 జయంతిని పురస్కరించుకుని భూత్పూర్ జాతీయ రహదారి-44కూడలిలో ఉన్న స్వామి వివేకానందుడి నిలువెత్తు విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ వివేకానందుని సూక్తులు దేశానికి ఎంతో ఆదర్శమని, యువత మేలుకొల్పేందుకు స్వామి వివేకానంద ఖ లెమ్ము నిద్రమేల్కొను..గమ్యాన్ని చేరేంత వరకు విశ్రమించకు..ంం అన్న ప్రభోత వాక్కులు సోమరులై, నిద్రావస్థలో కాలం గడుపుతున్న కొందరు యువకులకు ఎంతో స్ఫూర్తిని నింపాయని, భారత దేశ జాతి గౌరవం, ఔనత్యాన్ని స్వామి వివేకానందుడు చికాగో ప్రపంచ మహాసభలో పలికన వాక్కులు, సంభాషణలు ప్రపంచ దేశాల ప్రతినిధుల్ని సైతం ఆలోచింపజేశాయని పేర్కొన్నారు. దేశానికి ఆదర్శంగా నిలిచిన ఈ మహనుభావుడు కొల్‌కతాలో జనవరి 12,1863లో జన్మించాడని, చిన్న వయస్సులో దేశ ఆదర్శభావాలు కలిగి నరేంద్రుడిగా ఉన్న స్వామి వివేకానందుడిగా ప్రపంచ దేశాలకు సుపరిచయులుగా నిలిచారన్నారు. ఈ కార్యక్రమంలో సింగిల్ విండో చైర్మన్ కదిరే అశోక్‌రెడ్డితో పాటు బీఆర్ఎస్ నాయకులు సత్తూర్ నారాయణగౌడ్, టి మురళిధర్‌గౌడ్, టి శ్రీనివాస్‌రెడ్డి, మొహ్మద్ సాధిక్, సత్తూర్ అశోక్‌గౌడ్, సత్తూర్ సురేష్‌గౌడ్, గొడుగు వెంకటరాజు, పులగుర్ల మల్లేష్, సత్తూర్ రాకేష్‌గౌడ్, మేకల సత్యనారాయణ, బోరింగ్ నర్సింహులు, గడ్డం యాదయ్య, గడ్డం శ్రీనివాసులు, గడ్డం రాములు, గడ్డం ప్రేమ్‌కుమార్, బజార్ పరుశురాం, దొబ్బలి శ్రీశైలం, గడ్డంభీమస్వామి, వి మునుస్వామి తదితరులు పాల్గొనగా, బీజేపీ నుంచి తోక నరేందర్‌గౌడ్, ఫారూక్, సత్తూర్ సత్తయ్యగౌడ్, ప్రజా ఏక్తా పార్టీ నుంచి గడ్డం ఎల్లప్ప, అధికార పార్టీ కాంగ్రెస్ నుంచి గోవర్ధన్‌గౌడ్, లిక్కి విజయ్‌గౌడ్, జైదు శ్రీనివాసులు, వంశీధర్‌రెడ్డి, సంజీవరెడ్డి, మంగళి వెంకటనారాయణ, శ్రీను, ఎండి జమీర్, రవి, ధనుంజయ్ యాదవ్, హన్మంతు యాదవ్, నాగరాజ్ యాదవ్, రాందాస్ నాయక్, అభిరామ్, ముస్తఫా, బుచ్చిబాబు యాదవ్, సురేష్ యాదవ్ తదితరులు పాల్గొని స్వామి వివేకానందుడి విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.

**వనపర్తి టౌన్, జనవరి 12, ప్రభాతవార్త :** స్వామి వివేకానంద 161 వ జన్మదినం సందర్భంగా, వనపర్తి పట్టణంలోని టి.ఆర్.ఎస్ పట్టణ పార్టీ ఆధ్వర్యంలో స్వామి వివేకానందుని విగ్రహానికి ఘనంగా పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో వనపర్తి జిల్లా పరిషత్ చైర్మన్ రాకాసి లోక్నాథ్ రెడ్డి, టిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు వనపర్తి మున్సిపల్ చైర్మన్, గట్టు యాదవ్, టిఆర్ఎస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి మున్సిపల్ వైస్ చైర్మన్ వాకిటి శ్రీధర్, టిఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షులు మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ పలుస రమేష్ గౌడ్, టిఆర్ఎస్ పార్టీ పట్టణ ప్రధాన కార్యదర్శి గంధం పరంజ్యోతి, సోషల్ మీడియా కన్వీనర్ నందిమల్ల అశోక్, పార్టీ ఉపాధ్యక్షులు నీల స్వామి, టిఆర్ఎస్ పార్టీ కౌన్సిలర్లు, కాగితాల లక్ష్మీనారాయణ, పుట్టపాకుల మహేష్, బండారు కృష్ణయ్య, పెండ్యం నాగన్న యాదవ్, టిఆర్ఎస్ పార్టీ నాయకులు స్టార్ రహీం, ఎల్ఐసి కృష్ణ, శివ గౌడ్, ఉంగ్లం తిరుమల్, ఎలిశెట్టి వెంకటేష్, వజ్రా సాయిబాబా, గోనూరు యాదగిరి, నందిమల్ల రమేష్, బండారు గోపాల్, యూత్ కార్యదర్శి చిట్యాల రాము, మైనార్టీ అధ్యక్షులు జోయబ్, వెంకటేష్, డి తిరుపతయ్య, గొర్ల రామచంద్రయ్య, డి వెంకట్, తదితరులు పాల్గొని ఆ వివేకానందుడి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించడం జరిగినది.

**రాజాపూర్, జనవరి 12 ప్రభాతవార్త :** మండల పరిధిలోని ఇదిగానిపల్లి గ్రామంలో శుక్రవారం స్వామి వివేకానంద జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో ఎమ్మెల్యే జనుంపల్లి అనిరుధ్‌రెడ్డి స్వామి వివేకానంద విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటి ఛైర్మన్ రఘువీరారెడ్డి, ఉపసర్పంచ్ వెంకటేష్, కాంగ్రెస్ అధ్యక్షులు జంగయ్య, సీనియర్ నాయకులు వెంకట్‌రెడ్డి, గ్రామ పంచాయతీ సెక్రెటరీ శివ, వివేకానంద యూత్ సభ్యులు శేఖర్ యాదవ్, కుమ్మరి రాములు, తిరుపతిగౌడ్, శ్రీశైలం యాదవ్, సుంకు నర్సింలు, కుమ్మరి శ్రీనివాస్, బోరం చెన్నయ్య, ధనుంజయ, గోపాల్, రాములుగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

శ్రీరంగాపురం మండలం, జనవరి 12, ప్రభాతవార్త : స్వామి వివేకానంద 161 వ జయంతి సందర్భంగా మండల కేంద్రంలోని తహసిల్దార్ కార్యాలయం దగ్గర శుక్రవారం హనుమాన్ యూత్ సభ్యులు ఎం.గంగాధర్ యాదవ్, కాళ్ళ రాఘవేంద్ర, సిట్టి రాజుల శివ, పిఆర్టియు మండల ప్రధాన కార్యదర్శి వసంతపురం రాజు ఆధ్వర్యంలో నిర్వహించిన రక్తదాన శిబిరం విజయవంతంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా గ్రామ సర్పంచ్ వినీలరాణి కురుమయ్య, తహసిల్దార్ మురళి గౌడ్, ఎంపీడివో ప్రసన్న కుమారి, ఏఎస్సై రాజశేఖర్ రెడ్డి, ఎంపివో రాజు హాజరయ్యారు. తహసిల్దార్ మురళి గౌడ్, ఆర్ఐ రాధాకృష్ణ ఈ రక్తదానంలో పాల్గొని వారు కూడా రక్తదానం చేయడం జరిగింది. సర్పంచ్ వినీలరాణి కురుమయ్య మాట్లాడుతూ, రక్తదానం ప్రాణదానంతో సమానమని, రక్తదాతలను, రక్తదాన శిబిరం నిర్వహించిన హనుమాన్ యూత్ సభ్యులను, రక్తదానం చేసిన తహశీల్దార్ మురళి గౌడ్, ఆర్ ఐ రాధాకృష్ణని ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో కుమ్మరి గోవిందు, ఆశన్న, హమమాన్ యూత్ సభ్యులు సతీష్, మహేష్ సాయి నందన్, తదితరులు పాల్గొన్నారు.





















## పెద్దదిన్నె వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలకు ఎమ్మెల్సీ, ఎమ్మెల్యేకు ఆహ్వాన పత్రిక

**ఇటిక్యాల జనవరి12 ప్రభాతవార్త:** మండల పరిధిలోని పెద్దదిన్నె గ్రామంలో వెలసిన వెంకటేశ్వర స్వామి జాతర బ్రహ్మోత్సవాలు ఈనెల 20వ తేదీ నుండి 24వ తేదీ వరకు కొనసాగుతుండగా బ్రహ్మోత్సవాలకు హాజరుకావాలని శుక్రవారం ఉ దండపురం గ్రామంలో . స్థానిక గ్రామ సర్పంచ్ గోవర్ధన్ రెడ్డి. ఆలయ ధర్మకర్త జయసింహ. అర్చకులు గ్రామ పెద్దలు ఎమ్మెల్సీ చల్లావెంకటరామిరెడ్డిని. అలంపూర్ ఎమ్మెల్యే విజయుడు ను వారు ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆహ్వాన పత్రికను అందించి స్వామివారి శేష వస్త్రాలతో సత్కరించారు.

## రోడ్డు ప్రమాద ఘటనపై ఫిర్యాదు

**వెల్దండ, జనవరి 12 ప్రభాతవార్త:** మండలంలోని భైరాపూర్ గ్రామానికి చెందిన వంశీ వెల్దండ మండల కేంద్రంలో ఎలక్ట్రికల్ మెకానిక్‌గా పని చేస్తూ జీవనం కొనసాగిస్తూ బుధవారం రాత్రి పనులు ముగించుకొని స్వగ్రామానికి వెళ్తుండగా ద్విచక్ర వాహనంపై నుంచి క్రింద పడి ఆసుపత్రిలో చికిత్స పొందుతూ గురువారం మృతి చెందాడు. మృతి చెందిన ఘటనపై వంశీ సోదరుడు ఆంజనేయులు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ శ్రీనివాస్ తెలిపారు.

## రక్తదాన శిబిరం విజయవంతం

**వెల్దండ, జనవరి 12 ప్రభాతవార్త:** మండల పరిధిలోని పెద్దాపూర్ గ్రామంలో స్వామి వివేకానంద జయంతి సందర్భంగా యువశక్తి సంఘం ఆధ్వర్యంలో రక్తదానాన్ని ఏర్పాటు చేశారు. స్వామి వివేకానంద జయంతిని పురస్కరించుకొని ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేశారు. యువకులు రక్తదాన శిబిరంలో అధికంగా పాల్గొని శిబిరాన్ని విజయవంతం చేశారు. అదే విధంగా ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఎన్ఎస్ఎస్‌పీఓ ఆధ్వర్యంలో జాతీయ యువజన దినోత్సవాన్ని నిర్వహించి విద్యార్థులకు ముగ్గుల పోటీలు నిర్వహించారు. పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులను ప్రధానం చేశారు. కార్యక్రమంలోకళాశాలప్రిన్సిపాల్ సంజీవరెడ్డి, ఎం.శివ ప్రసాద్, విజయలక్ష్మి, ఎంపీటీసీ చక్రవర్తిగౌడ్, నాయకులు శ్రీనివాస్ గౌడ్, దుర్గాపురం యాదయ్య, కొండలు, శివరాం, రాఘవేందర్, షకీల్ బాబా, పోలే రాజేష్, రవిజేత, గోవర్ధన్‌గౌడ్, శరత్‌తో పాటు యువశక్తి సంఘం సభ్యులు తదితరులు ఉన్నారు.

## వైభవంగా కుడారై ఉత్సవం

**బిజినేపల్లి, జనవరి 12 ప్రభాతవార్త:** వట్టెం శ్రీ వెంకటేశ్వరస్వామి దేవస్థానంలో ధనుర్మాస ఉత్సవాలలో భాగంగా శుక్రవారం అత్యంత పవిత్రమైన కుడారై ఉత్సవము వైభవంగా జరిగింది. దేవస్థాన ప్రధాన అర్చకులు కారంపూడి కృష్ణమాచార్యులు నరసింహాచార్యులు, తివారి విజయ్ స్వాముల అర్చకత్వంలో శాస్త్రవేత్తంగ కూడారై ఉత్సవాన్ని నిర్వహించారు. వివిధ ప్రాంతాల నుంచి విచ్చేసిన భక్తాదుల సమక్షంలో గోదా అమ్మవారికి 108 గంగాలాలలో ప్రసాదాలను సమర్పించి ధనుర్మాస విశిష్టతను చాటిచెప్పారు. దేవస్థాన సభ్యులు కొత్త చంద్రారెడ్డి, గబ్బసత్య నారా యణ, జక్‌పాల్‌రెడ్డి, మేనేజర్ శ్రీనివాసులు, మావిళ్ల రామకృష్ణ, అనురాధ, వెంకట నారాయణ, రామతేజ, వెంకటేష్ పాల్గొన్నారు.

## వైద్య ఖర్చులకు ఆర్యవైశ్యుల ఆర్థిక సాయం

**బిజినేపల్లి, జనవరి12 ప్రభాతవార్త:** ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడిన బిళ్ళకంటి వినయ్‌కుమార్ వైద్య ఖర్చుల నిమిత్తము శుక్రవారం ఆర్యవైశ్యుల సంఘం ఆర్థిక సహాయం అందించారు. బిజినేపల్లి మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు గంధం వెంకటేశ్వర్లు, నాగర్‌కర్నూల్ తాలూకా రైస్‌మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షులు గుబ్బ నరేష్, ప్రధాన కార్యదర్శి మేడిశెట్టి చంద్రశేఖర్‌ఆధ్వర్యంలో నాగర్‌కర్నూల్ జిల్లా రైస్‌మిల్ అసోసియేషన్ అధ్యక్షులు జూలూరు రమేష్‌బాబు, ప్రధాన కార్యదర్శి బిల్లకంటి రవికుమార్, కోశాధికారి ఆకుతోట నవీన్ సహకారంతో జిల్లా రైస్‌మిల్లర్స్ అసోసియేషన్ తరపున ఒక లక్ష రూపాయలు ఆర్థిక సహాయం అందించారు. మహబూబ్‌నగర్ కౌకుంట్ల శ్రీనివాసులు పదివేల రూపాయల ఆర్థిక సాయం అందించారు. నగదును పాలెం ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు కొత్త బాలరాజు, పరచూరి సుబ్రమణ్యం, ఒరుగంటి సంతోష్‌కుమార్, పోల శ్రీనివాసులు అందించారు.

## జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్‌గా జిల్లా అదనపు కలెక్టర్ బాధ్యతలు

**గద్వాల ప్రతినిధి, జనవరి 12 ప్రభాతవార్త:** జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్‌గా అదనపు కలెక్టర్ అపూర్వ చౌహాన్ శుక్రవారం బాధ్యతలు చేపట్టారు. జోగులాంబ గద్వాల జిల్లా గ్రంథాలయ సంస్థలకు సంబంధించిన వ్యవహారాలు, విధులను నిర్వహించడానికి గ్రంథాలయ చైర్మన్‌గా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్‌ను నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసిందని, ప్రభుత్వ ఉత్వర్వుల మేరకు పదవి బాధ్యతలు చేపట్టానని, ఈ సందర్భగా గ్రంథాలయ సంస్థల అభివృద్ధికి తనవంతు కృషి చేస్తానని అదనపు కలెక్టర్ అపూర్వ చౌహాన్ తెలిపారు.

## ఇసుక ట్రాక్టర్ల పట్టివేత : కేసు నమోదు

**చిన్నచింతకుంట, జనవరి12 ప్రభాతవార్త:** మండల పరిధిలోని పల్లమర్రి ముచ్చింతల గ్రామాల సమీపంలోని ఊకచెట్టు వాగు నుంచి అక్రమంగా ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్లను పట్టుకున్నట్లు ఎస్సై ఆర్.శేఖర్ తెలిపారు. ఎస్సై తెలిపిన వివరాల ప్రకారం మండల పరిధిలోని పల్లమర్రి గ్రామ సమీపంలో గల ఊకచెట్టు వాగు నుంచి ఎలాంటి అనుమతులు లేకుండా గుగ్గిళ్ల కుమార్, బోగాల రవికుమార్‌లకు చెందిన రెండు ట్రాక్టర్లు అదే విధంగా ముచ్చింతల గ్రామ సమీపంలోని ఊకచెట్టు వాగు నుంచి అక్రమంగా ఇసుకను తరలిస్తున్న రవికి చెందిన ట్రాక్టర్‌ను పట్టుకున్నట్లు ఎస్సై తెలిపారు. ఈ మూడు ట్రాక్టర్ల యజమానులపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.

**కోడిపందాల స్థావరంపై దాడి:** మండల పరిధిలోని అల్లిపూర్ గ్రామంలో రహస్యంగా కోడిపందాలు ఆడుతున్నారన్న సమాచారం మేరకు పోలీస్ బృందంతో దాడిచేయగా అల్లిపూర్‌కు చెందిన బోయశేఖర్, వనపర్తి జిల్లా ఆత్మకూర్ మండలం గోపన్నపేటకు చెందిన కురువ శివునిలను అదుపులోకి తీసుకుని, రెండు కోళ్లనుస్వాధీనం చేసుకున్నట్లుఎస్సై తెలిపారు. కోడి పందాలను ఆడిన వ్యక్తులపై కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

## ఉమ్మడి మండలాల రియల్ ఎస్టేట్ యూనియన్ కమిటీ ఎన్నిక

**కొత్తకోట, జనవరి 12, ప్రభాతవార్త:** కొత్తకోట, మదనాపురం మండలాల రియల్ ఎస్టేట్ ఏజంట్ల యూనియన్ కమిటీని శుక్రవారం రియల్ ఎస్టేట్ సభ్యుల సమక్షంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కొత్తకోట లోని బ్రహ్మంగాని గుడి దగ్గర రెండు మండలాల రియల్ ఎస్టేట్ ఏజంట్ల కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షులు ఎస్‌టిడీ.వెంకటేష్, గంగు వెంకట్ రెడ్డి, వెంకటన్న గౌడ్, అధ్యక్షుడు పెంటన్న యాదవ్, ఉపాధ్యాక్షుడు : దాసరి రమేష్, సెక్రటరీ కొన్నూర్ రవి, కోశాధికారి చీర్ల శ్రీనివాసులు, సహాయ కోశాధికారి సుక్క భాస్కర్, ప్రచార కార్యదర్శులు వై.నరేష్, కూరగాయల కురుమన్న, సలహాదారులు మక్బుల్ పాషా, రాయినిపేట లాలు, ఈ సందర్భంగా అధ్యక్షుడు పెంటన్న యాదవ్ మాట్లాడుతూ రియల్ ఎస్టేట్ వ్యాపారులకు ఎలాంటి ఇబ్బందులు ఎదురైన యూనియన్ మీకు అండగా ఉంటుందని తెలిపారు. నున్న అధ్యక్షుడుగా ఏకగ్రీవంగా ఎన్నిక చేసిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు. ఈ సమావేశంలో సభ్యులు రామచంద్రారెడ్డి, సిరిగిరి ఈశ్వర్, తిరుపతయ్య, విష్ణు, వడ్డే కృష్ణ, చుక్క శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## సంతూర్ వారి ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు

**లింగాల, జనవరి 12 ప్రభాతవార్త:** లింగాల మండల కేంద్రంలోని శ్రీకోదండ రామాలయంలో సంతూర్ వారి ఆధ్వర్యంలో శుక్రవారం సంక్రాంతి రంగోలి సంబరాల్లో భాగంగా మహిళలకు ముగ్గుల పోటీలు నిర్వహించారు. ఈ పోటీల్లో మొత్తం 31 మంది మహిళలు, ఒక అబ్బాయి ముగ్గుల పోటీలో పాల్గొన్నారు. పోటీలో ప్రథమ బహుమతి మంజుల సూట్‌కేస్, ద్వితీయ బహుమతి చరణ్ కిచెన్ సెట్, తృతీయ బహుమతి సుమలత హాట్‌బాక్స్, మిగతా వారికి కన్సోలేషన్ బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో విజయ్‌కుమార్, మేనేజర్ జనార్ధన్, ప్రత్యూష, అనిత, శ్రీకాంత్, సతీష్ పాల్గొన్నారు.

## విహార యాత్రలో సహకార సంఘం (విండో) సిబ్బంది!?



**పానగల్, జనవరి 12, ప్రభాతవార్త:** ఎలాంటి అనుమతులు లేకుండా పానగల్ మండల కేంద్రానికి చెందిన సహకార సంఘం ప్రైవేట్ లిమిటెడ్ సింగిల్ విండో సిబ్బంది. గత రెండు రోజులుగా విధులు ఎగ్గొట్టి విహారయాత్రలో విహరిస్తున్న వైనం చోటుచేసుకుంది. పానగల్ మండల కేంద్రాల్లోని సింగిల్ విండో కార్యాలయంలో విధులు నిర్వహిస్తున్న ఎనిమిది మంది సిబ్బందికి గాను ఇద్దరు మినహా మిగిలిన వారు ఆఫీసుకు గైర్హాజరు కావడంతో మండలానికి చెందిన ప్రజలు వివిధ పనుల పై కార్యాలయానికి వెళ్ళగా వారు ఎదుర్కొంటున్న ఇబ్బందులను ఇదరులలో పంచుకుంటూ విలేకరులతో ఏకరువు పెట్టారు. దీంతో ఆరా తీయగా కార్యాలయంలో 8 మంది సిబ్బంది లో రెండు రోజులుగా ఇద్దరు మాత్రమే విధులు నిర్వహిస్తున్నారు. ప్రజల ఫిర్యాదు మేరకు జిల్లా ఇన్చార్జి డిసిఒ రఘునాథరావు ఆదేశాల మేరకు వనపర్తి జిల్లా డిసిఒ కార్యాలయ అధికారి విచారణ నిమిత్తం పానగల్ కార్యా లయానికి చేరుకుని విచారించగా గత రెండు రోజులుగా విధులకు హాజరు కానట్టు ధృవీకరించారు ఎలాంటి అనుమతులు లేకుండా విధులకు గైర్హాజరు కావడం నిర్లక్ష్యం వహించడం పట్ల జిల్లా అధికారులు ఆగ్రహం వ్యక్తం చేస్తు న్నట్లు తెలిపారు. దీని పై ఇన్చార్జి డి సి ఓ విచారణ చేపట్టి తగు చర్యలు చేపడతామని తెలిపారు. కొనుగోలు కేంద్రాల నిర్వాహకులతో విండో సిబ్బంది కూడా కలిసి విహారయాత్రలో విహరిస్తున్నట్లు సమాచారం మేరకు జిల్లా కార్యాలయంలో పని చేస్తున్న ఉద్యోగినీ పానుగల్ సింగిల్‌విండో కార్యాల యానికి పంపించి సమాచారాన్ని తీసుకున్నారు. కార్యాలయ సిబ్బంది గైర్హా జరు విషయాన్ని డిసిఓ దృష్టికి తతీసుకెళ్లడం జరిగిందని ఉద్యోగి కిరణ్ కుమార్ తెలిపారు. కార్యాలయంలో రిజిస్టర్లలో కూడాసెలవు మంజూరైనట్లు ఎలాంటి సమాచారం లేదన్నారు. కాగా డిసిఓ రఘునాథరావు మాట్లాడుతూ సిబ్బందిపై విచారణ చేపట్టి తగు చర్యతు తీసుకుంటామని అన్నారు.

## తల్లిదండ్రులకు అండగా ఉంటాం

### రూ.5లక్షల చెక్కును అందజేసిన సిపిఐ జాతీయ నేతలు





**అలంపూర్ జనవరి 12, ప్రభాతవార్త:** సిపిఐ రాష్ట్ర కార్యాలయంలో రెడ్ గార్డు గాపనిచేస్తున్న శాంతినగర్ కి చెందిన రాజ్‌కుమార్ ఇటీవలే హార్ట్ స్ట్రోక్ తో మృతి చెందారు. శుక్రవారం శాంతినగర్‌లో బాధిత కుటుంబాన్ని సిపిఐ జాతీయ కార్యదర్శి కె.నారాయణ, సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యులు మాజీ ఎమ్మెల్యే చాట వెంకట్ రెడ్డి పరామర్శించారు. ఆ పార్టీ తరపున రూ.5 లక్షల చెక్కును తల్లిదండ్రులకు అందజేశారు. ఈ సందర్భంగా నారాయణ మాట్లాడుతూ అతిపిన్న వయస్సులోనే రాజ్ కుమార్ లాంటి యువకుడు అకాల మృతి చెందడం ఎంతో బాధాకరమని అన్నారు. భవిష్యత్తులో తల్లిదండ్రులకు సిపిఐ పార్టీ అండగా ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఐ పార్టీ జిల్లా అధ్యక్షులు ఆంజనేయులు, శాంతి రాజు, గోవిందు, తదితరులు పాల్గొన్నారు. అదే విధంగా సిపిఐ ఎమ్మెల్యే కూనం సాంబశివరావు బాధిత కుటుంబానికి చెక్కును అందజేశారు.

## తేనేటి విందులో మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి



నూతన బుల్లెట్ వాహనాన్ని ప్రారంభించిన మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు

**ఇటిక్యాల, జనవరి 12 ప్రభాతవార్త:** మండల పరిధిలోని ఎర్రవల్లి చౌరస్తాలో గల ఎంపిటిసి నీలిలక్ష్మి శ్రీనివాసులు నివాసంలో మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు తేనేటి విందులో పాల్గొన్నారు. శబరిమల, అయ్యప్ప స్వామి దర్శనం చేసుకుని కేరళ నుండి హైదరాబాద్ వెళ్తున్న సందర్భంగా, వారికి స్వాగతం పలకగా కాంగ్రెస్ కార్యకర్తలతో కలిసి వారితో తేనేటి విందులో మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా షేక్‌పల్లె గ్రామానికి చెందిన కాంగ్రెస్ కార్యకర్త యువరాజు నూతన బుల్లెట్ వాహనం కొనుగోలు చేయగా ఆ వాహనాన్ని మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు ప్రారంభించారు. ఈ సందర్భంగా కార్యకర్తలకు భరోసా కల్పించి ధైర్యంగా ఉండాలని కాంగ్రెస్ ప్రభుత్వంలో పేదలందరికి న్యాయం జరుగుతుందన్నారు. కార్యక్రమంలోఎర్రవల్లి ఎంపిటిసి నీలి లక్ష్మి శ్రీనివాసులు, సర్పంచ్ మధునాయుడు, లోకారెడ్డి, ఉపసర్పంచ్ మునిగౌడ్, యువరాజు, బజారన్న, బలరాముడు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ జూనియర్ కళాశాలను ఏర్పాటు చేయండి



**రాజాపూర్, జనవరి 12 ప్రభాతవార్త:** మండల కేంద్రం దినదినాభివృద్ధి చెందుతుందని ప్రభుత్వ జూనియర్ కళాశాల ఎంతో అవసరమని రాజాపూర్ మండల కేంద్రంతోపాటు మండల పరిధిలోని వివిధ గ్రామాలకు చెందిన విద్యార్థులు ఇంటర్ విద్య కోసమై జడ్చర్ల, షాద్‌నగర్, మహబూబ్ నగర్ తదితర పట్టణాలకు తరలివెళ్తున్నారని రాజాపూర్ మండల కేంద్రానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు, గ్రామానికి చెందిన పలువురు యువకు లు శుక్రవారం జడ్చర్ల ఎమ్మెల్యే జనుంపల్లి అనిరుధ్‌రెడ్డికి వినతి పత్రం సమర్పించారు. రాజాపూర్ మండలంలో కళాశాల ఎంతో అవసరమని, తప్పనిసరిగా ఈ వినతిని తిరస్కరించుకుండా త్వరలోనే మండల కేంద్రంలో కళాశాల ఏర్పాటుకు కృషి చేయాలని ఎమ్మెల్యే జనుంపల్లి అనిరుధ్‌రెడ్డికి విన్నవించినట్లు పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు తెలిపారు. ఈ విష యమై ఎమ్మెల్యే అనిరుధ్‌రెడ్డిసానుకూలంగాస్పందించారని ఈ సందర్భంగా పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పేర్కొన్నారు. కార్యక్రమం లో రాజాపూర్ మండల కేంద్రంతోపాటు మండల పరిధిలోని వివిధ గ్రామా లకు చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, రాజాపూర్ మండలా నికి చెందిన పలువురు యువకులు ఉన్నారు.

## అయోధ్య రామయ్య అక్షింతలు వితరణ

**బిజినేపల్లి, జనవరి 12 ప్రభాతవార్త :** అయోధ్యలో నిర్మాణం జరుగుతున్న శ్రీరాముని దివ్య భవ్య మందిర ప్రారంభోత్సవం జనవరి 22న జరగనున్న నేపథ్యంలో ఈ వేడుకను ప్రతి ఇంట జరుపుకునే విధంగా రామ సేవకులు పని చేస్తున్నారు. ఉత్తరప్రదేశ్‌లోని అయోధ్య రామాలయం నుంచి బాలరాముని పూజలో ఉపయోగించిన అక్షింతలు అన్ని గ్రామాల్లో ఇంటింటికి అందజేస్తున్నారు. మంగనూరు ప్రధానాలయాల్లో ఉంచిన అక్షింతలను శుక్రవారం ఇంటింటికి తిరిగి వితరణ చేశారు. వేడుకను పురస్కరించుకుని దేశంలోని ప్రతిహిందూ కుటుంబానికి అయోధ్యలోని బాలరాముని పూజలో ఉపయోగించిన అక్షింతలు, రామాలయ చిత్రపటము అందించారు. అయోధ్య నుండి తీసుకొచ్చిన అక్షింతలు రామాలయ చిత్రపటము అందించారు. అయోధ్య నుండి తీసుకొచ్చిన అక్షింతలు శ్రీరామ సేవకుల ద్వారా ఇంటింటికి పంపిణీ చేయడం భక్తిభావం మధ్య ఓలలాడింది. బూదురు శ్రీనివాస్‌రెడ్డి, గుబ్బ తిరుపతయ్య, చరణ్, తోకయాదయ్య, ఆంజనేయులు, విష్ణు, అంజన్‌రెడ్డి, రామ కృష్ణారావు ప్రతిఇంటికిఅక్షింతలు అందేవిధంగా నిర్వాహకులు ప్రత్యేక చర్యలు చేపట్టారు. విశ్వహిందూ పరిషత్, బంజారాదళ్, రాష్ట్రీయ స్వయం సేవక్‌సంఘ్, వివిధ క్షేత్రకార్యకర్తలు, వివిధహిందూధార్మిక సంస్థలు పాల్గొన్నారు.



## కేంద్ర ప్రభుత్వ పథకాలపై అవగాహన కల్పించడమే లక్ష్యం

### -కేంద్రప్రభుత్వ జలశక్తి శాఖ జాయింట్ సెక్రటరి రాజ్‌కుమార్ మిశ్రా



మాట్లాడుతున్న కేంద్రప్రభుత్వ జలశక్తి శాఖ జాయింట్ సెక్రటరి రాజ్‌కుమార్ మిశ్రా

**వెల్దండ, జనవరి12 ప్రభాతవార్త:** మన సంకల్పం వికాసిత్ భారత్ సంకల్ప యాత్ర ద్వారా ప్రజల్లో కేంద్ర ప్రభుత్వ పథకాలపై అవగాహన కల్పించడమే లక్ష్యంగా వెల్దండ మండల కేంద్రంలోని రైతు వేదిక భవన్‌లో శుక్రవారం కేంద్రప్రభుత్వ జలశక్తి శాఖ జాయింట్ సెక్రటరి రాజ్‌కుమార్ మిశ్రా అన్నారు. సంకల్పయాత్రలోభాగంగా నిర్వహించిన గ్రామ సభకు హాజరైన రాజ్‌కుమార్ మిశ్రాను గ్రామ సర్పంచ్ యెన్నం భూపతిరెడ్డి, డీఆర్‌డీఏ పీడీ నర్సింగరావు, మహిళా సంఘం అధ్యక్షురాలు భారతమ్మలు శాలువాలతో సన్మానించి పుష్పగుచ్ఛంఅందించారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో రాజ్‌కుమార్‌మిశ్రా మాట్లాడుతూ భారత ప్రభుత్వం రాష్ట్రాల భాగస్వామ్యంతో పారిశుధ్య సౌకర్యాలు, అవసరమైన ఆర్థిక సేవలు, ఎల్‌పీజీ కనెక్షన్లు, పేదలకు గృహా లకు, ఆహార భద్రత వంటి ప్రాథమిక సౌకర్యాలను అందించడానికి దాని ప్రధాన పథకాల ద్వారా సంతృప్త మిషన్‌లో చురుకుగా నిమగ్నమై ఉంది. సరైన పోషకాహారం, నమ్మకమైన ఆరోగ్యం, సంరక్షణ, స్వచ్ఛమైన తాగు నీరు, నాణ్యమైన విద్యలాంటి సేవలను అర్హులైన లబ్ధిదారులందరికి అందుబాటులో ఉంచడం భారత ప్రభుత్వ లక్ష్యమన్నారు. 2040 నాటికి స్వాళంభన, అభివృద్ధి చెందిన భారత దేశ యొక్క లక్ష్యాన్ని సాధించడం, భారత ప్రభుత్వ పథకాలతో సంతృప్తను సాధించడం, పేద ప్రజలకు పథకాలు చేరుకోవడంపై దృష్టి సారించడం యాత్ర లక్ష్యమని తెలిపారు. వివిధ పథకాల క్రింద అర్హులై ఉండి కానీ ఇప్పటి వరకు ప్రయోజనాలు పొందనిబలహీన వర్గాలకుఅవగాహన కల్పించడం కోసం యాత్ర నిర్వహిస్తున్నామన్నారు. దేశ ప్రధాని నరేంద్రమోడీ సందేశాన్ని ఎల్‌ఈడీ తెరపై ప్రజలతో కలిసి రాజ్‌కుమార్ మిశ్రా వీక్షించారు. కార్యక్రమంలో నాబార్డ్ డీడీఎం నికిల్‌పాండే, ఎస్‌బీఐబ్యాంక్ రీజినల్ మేనేజర్ వెంకట్‌నారాయణ, వికాసిత్ యాత్ర జిల్లా నోడల్ అధికారి కౌశల్ కిశోర్ పాండే, ఎంపీడీఓ శ్రీనివాసులు, రాములునాయక్, సునిత, సంతోష్ తదితరులు ఉన్నారు.

## మండల కేంద్రంలో సాధారణ సర్వసభ్య సమావేశం

### చెరువుల ఆక్రమణలను గుర్తించాలి ఎమ్మెల్యే జనుంపల్లి అనిరుధ్‌రెడ్డి వివిధ శాఖల పనితీరుపై ఆగ్రహం వ్యక్తం





మాట్లాడుతున్న ఎమ్మెల్యే అనిరుధ్‌రెడ్డి

**రాజాపూర్, జనవరి 12 ప్రభాతవార్త:** రాజాపూర్ మండల కేంద్రంలో ఎంపిపి సుశీల రమేష్‌నాయక్ ఆధ్వర్యంలో శుక్రవారం ఏర్పాటు చేసిన సాధారణ సర్వసభ్య సమావేశానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే జనుంపల్లి అనిరుధ్‌రెడ్డి హాజరయ్యారు. ఈ మేరకు వివిధ గ్రామాల సర్పంచ్‌లు విద్యుత్‌శాఖ గ్రామీణ మంచినీటి సరఫరా శాఖపై సమస్యలు ఉన్నాయని ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్తూ ఆయా శాఖల అధికారులపై మండిపడ్డారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జనుంపల్లి అనిరుధ్‌రెడ్డి మండలంలోని వివిధ శాఖలకు సంబంధించిన అధికారులతో మాట్లాడి ఆయా శాఖల పనితీరుపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. కొన్ని శాఖల అధికారులపై మండిపడ్డారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మండలంలోని చెరువులు, కుంటలు, కబ్జాలకు గురవుతున్నాయనిచెరువుల్లో కొందరు ఇష్టానుసారంగా ఒండ్రు మట్టిని తరలించారని వాటిపై సరైన నివేదిక అందజేయాలని చిన్న నీటిపారుదల శాఖ అధికారులను కోరారు. అలాగే ప్రతి చెరువు కుంటలకు ఎఫ్‌టిఎల్ గుర్తించాలని అక్రమాలకు గురికాకుండా చూడాలని ఎవరైనా ఇబ్బందులకు గురిచేస్తే చట్టపరంగా చర్యలు తీసుకోవాలని వారికి సూచించారు. మండలంలోని ప్రతిశాఖకు సంబంధించిన అధికారులు సక్రమంగా తమ విధులను నిర్వర్తించాలని సూచించారు. తొందరలోనే మండలంలోని ఆయా ఫ్యాక్టరీలను సందర్శించి అధిక పొల్యూషన్ ఉన్న ఫ్యాక్టరీలపై చర్యలుతీసుకుంటానని అన్నారు. అలాగే అన్నిశాఖల అధికారులందరూ సమిష్టిగాపనిచేసి మండల అభివృద్ధికికృషి చేయాలని కోరారు. సమావేశంలో ఎమ్మెల్యే జనుంపల్లిఅనిరుధ్‌రెడ్డితో పాటుఎంపిపి సుశీల రమేష్‌నాయక్, వైస్ ఎంపిపి మహిపాల్‌రెడ్డి, కో ఆప్షన్ అల్తాఫ్ బేగ్, వివిధ గ్రామాలసర్పంచ్‌లు, ఎంపిటిసిలు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## ఎన్నికల్లో ఇచ్చిన హామీలను ప్రభుత్వం అమలు చేయాలి

### ● ఎమ్మెల్సీ చల్లా వెంకట్రామిరెడ్డి ● అలంపూర్ అభివృద్ధి కొరకు పనిచేస్తా : అలంపూర్ ఎమ్మెల్యే విజయుడు



ఉదండాపూరంలో నూతన పంచాయతీని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ

**ఇటిక్యాల జనవరి12, ప్రభాతవార్త:** ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన హామీలను సత్వరమే కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేయాలని పుస్తకాలను అమలు చేసే వరకు వేచి చూస్తామని ఎమ్మెల్సీ చల్లా వెంకట్రామిరెడ్డి అన్నారు. అదే విధంగా ఎమ్మెల్సీ చల్లా వెంకట్రామిరెడ్డి సహకారంతో అలంపూరు నియోజకవర్గం అభివృద్ధి కోసం పనిచేస్తానని, అలంపూర్ ఎమ్మెల్యే విజయుడు అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని జింకలపల్లి, శనగపల్లి, ఉదండాపూరం గ్రామాలలో జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద ఒక్కోగ్రామపంచాయితీ ని 20 లక్షల రూపాయలతో కొత్తగా భవనాలు నిర్మించారు. శుక్రవారం మూడు కొత్త గ్రామపంచాయితీ భవనాలను ఎమ్మెల్సీ చల్లా వెంకట్రామిరెడ్డి అలంపురం ఎమ్మెల్యే విజయుడు, స్థానిక జెడ్పిటిసి హనుమంత్ రెడ్డి, ఎంపీపీ స్నేహ శ్రీధర్ రెడ్డి, స్థానిక గ్రామాల సర్పంచులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ చల్లా వెంకట్రామిరెడ్డి మాట్లాడుతూ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను సత్వరమే అర్హులైన వారికి అమలు చేయాలని నియోజకవర్గంలో పూర్తి స్థాయిలో రైతులకు సాగునీరు అందించేలా సంబంధిత శాఖల అధికారులతో మాట్లాడుతామని ప్రజలకు వివరించారు. జింకలపల్లి గ్రామంలో పలువురు నాయకులు ఆర్డీఎస్ ప్రాజెక్టు ద్వారా కాలువలకు సాగునీరు అందించి రైతులను ఆదుకోవాలని ఎమ్మెల్సీ చల్లా వెంకట్రాంరెడ్డి దృష్టికి తీసుకుపోగా నీటిపారుదల శాఖ అధికారులతో మాట్లాడి కాల్వలకు నీటిని విడుదల చేయిస్తామని ఎమ్మెల్సీ నాయకులకు సూచించారు. ఈ కార్యక్రమంలో సింగిల్ విండో చైర్మన్ రంగారెడ్డి, అలంపూర్ మార్కెట్ యార్డు మాజీ చైర్మన్ రామ్‌దేవ్‌రెడ్డి, జోగులాంబ ఆలయ మాజీ చైర్మన్ బాలకృష్ణారెడ్డి, నాయకులుశ్రీధర్‌రెడ్డి, రవీందర్‌రెడ్డి, సత్యనారాయణరెడ్డి, తిమ్మాపురం నారాయణ నాయుడు, సుదర్శన్ రెడ్డి, లక్ష్మీనారాయణ రెడ్డి, శేఖర్‌రెడ్డి, శేఖర్‌గౌడ్, రఘురెడ్డి, ఎంపిటిసి తిరుపతిరెడ్డి, ఈదన్న, వెంకటేశ్ గౌడ్, చంద్రగౌడ్, గోవర్ధన్, పరమేశ్ గౌడ్, వెంకటన్న పాల్గొన్నారు.

## క్రీడలు మానసిక ఉల్లాసానికి దోహదపడతాయి



ఎమ్మెల్యే చేతుల మీదుగా విజేతలకు బహుమతులు ప్రధానం చేస్తున్న దృశ్యం

**ఉప్పునుంతల, జనవరి 12 ప్రభాతవార్త:** యువతకు క్రీడలు, మానసిక ఉల్లాసానికి దోహదపడతాయని అచ్చంపేట ఎమ్మెల్యే డా. వంశీకృష్ణ అన్నారు. మండలంలోని దేవదారి కుంట తండాలో ఈనెల 2 నుండి అచ్చంపేట విలేజ్ ప్రీమియర్ లీగ్ 3 (సివికెపిపిఎల్) క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించారు. ముగింపు కార్యక్రమంలో భాగంగా శుక్రవారం సాయంత్రం మ్యాచ్‌లో గెలుపొందిన విజేతలకు అచ్చంపేట ఎమ్మెల్యే డా. వంశీకృష్ణ చేతుల మీదుగా బహుమతులు ప్రధానం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ యువతకు క్రీడల వల్ల దేహధారుడ్యం పెంపొందుతుందని, క్రీడల వల్ల మానసిక ఉల్లాసం పెంపొందుతాయని అన్నారు. క్రీడల్లో గెలుపోటములు సహజమని, ప్రతి క్రీడాకారుడు గెలుపు కోసం కృషి చేయాలన్నారు. క్రీడలతో చెడు అలవాట్లకు దూరమవు తారని, యువత క్రీడల వైపు ఆసక్తి చూపాలన్నారు. ఫైనల్ మ్యాచ్ భీమ్ వారియర్స్ జట్టు, ఆర్ఆర్ వారియర్స్ జట్టు తలపడగా భీమ్ వారియర్స్ జట్టు విజయం సాధించారు. విజేతలకు మొదటి బహుమతి ఎంపిపి అరుణా నర్సింహారెడ్డి అందజేయగా, ద్వితీయ బహుమతి అమరేందర్‌రెడ్డి (ఎన్నారై) సహకారంతో విజేతలకు అందజేశారు. అదేవిధంగా మొదటి, రెండవ షీల్డ్ కప్పు ప్రతి మ్యాచ్‌కి మ్యాన్ ఆఫ్ దిమ్యాచ్, మ్యాన్ ఆఫ్‌ది సిరీస్ దాత యూత్ కాంగ్రెస్ నియోజకవర్గం వర్కింగ్ ప్రెసిడెంట్ క్యామ మల్లయ్యసహకారంఅందజేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే డా.వంశీకృష్ణతో పాటు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కట్ట అనంతరెడ్డి, తిప్పర్తి నరసింహారెడ్డి, సీనియర్ న్యాయవాది గంగాపురం రాజేందర్, వైస్ ఎంపిపి వెంకటేష్, ఉప్పునుంతల మాజీ సర్పంచ్ బాన్యానాయక్, రేణయ్య, దేవదారికుంట తండా ఉపసర్పంచ్ జైపాల్, క్రికెట్ టోర్నమెంట్ నిర్వాహకులు గోవింద్‌సింగ్, రతన్‌సింగ్, కృష్ణ, రమేష్, మత్రు, రాందాస్ క్రీడాకారులు పాల్గొన్నారు.

## పాఠశాలల్లో సంక్రాంతి సంబురాలు

**భూత్పూర్, జనవరి 12, ప్రభాతవార్త:** రేపట్నుంచి తెలుగు ప్రజలు ఎంతో ముచ్చటగా, సాంప్రదాయ బద్ధంగా జరిపే మూడ్రోజుల ముచ్చటైన పండుగ సంక్రాంతిని పురస్కరించుకుని భూత్పూర్ మున్సిపాలిటీ పరిధిలో శుక్రవారం ఆయా పాఠశాలల యాజమాన్యాలు, మహిళా ఉపాధ్యాయురాళ్లు, బాలబాలికలు సంబురంగా నిర్వహించారు. పాఠశాలలకు సెలవులు ప్రకటించడంతో చిన్నారి బాలికల కోరిక మేరకు ఆయా పాఠశాలలు చిన్నారులకు సంక్రాంతి ముగ్గుల పోటీలు నిర్వహించి బహుమతులు అందజేశారు. పట్టణ కేంద్రంలోని సాహితీ కాన్సెప్ట్ స్కూల్‌లో జరిగిన బాలల సంక్రాంతి వేడుకలకు మున్సిపల్ చైర్మన్ సత్తూర్ బస్వరాజ్ గౌడ్ ముఖ్య అతిథిగా హాజరై కన్నుల పండువగా రంగవల్లులల్లిన చిన్నారి బాలికలను ప్రశంసించారు. వివిధ వేషధారణలతో చిన్నారులు పలు వురిని ఆకర్షించారు. పాఠశాల కరస్పాండెంట్ అండ్ ప్రిన్సిపాల్ సత్యనారాయణ(సత్యం) నేతృత్వంలో సంబరాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో చైర్మన్‌తో పాటు బీఆర్ఎస్ పార్టీ ప్రధాన కార్యదర్శి తూము శ్రీనివాస్‌రెడ్డి నాయకులు గడ్డం రాములు, వడ్ల బ్రహ్మయ్య, సత్తూర్ సురేష్‌గౌడ్, సత్తూర్ రాకేష్‌గౌడ్, సత్తూర్ తిరుపతయ్యగౌడ్, బజార్ పరుశురాం తదితరులు పాల్గొన్నారు. ఇదే విధంగా ఠాగూర్ మెమోరియల్ స్కూల్‌లో ముగ్గుల పోటీలు కరస్పాండెంట్ గొడుగు వేదాంతంవెంకటయ, ప్రిన్సిపాల్ చాముండేశ్వరిల నేతృత్వంలో జరిగాయి, న్యూ ఎరా హైస్కూల్ కరస్పాండెంట్ క్రాంతి కుమార్, ప్రిన్సిపాల్‌భరద్వాజలఆధ్వర్యంలో నిర్వహించారు, అమిస్తాపూర్ దయానంద విద్యామందిర్ పాఠశాలలో కరస్పాండెంట్ సురేందర్‌గౌడ్‌నేతృత్వంలో చిన్నారులు, మహిళా ఉపాధ్యాయురాళ్లు సంక్రాంతి ముగ్గుల పోటీ నిర్వ హించి సంక్రాంతిసంబరాలు ఘనంగానిర్వహించారు. ఆయా పాఠశాల ల్లో అల్లిన బాలికల రంగవల్లులు పలువురిని ఆకర్షించాయి.

## పేకాట స్థావరంపై దాడి

### రూ.2,43,000 లక్షల నగదు స్వాధీనం



వివరాలు వెల్లడిస్తున్న ఎస్ఐ మహేందర్

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, జనవరి 12 ప్రభాతవార్త:** నాగర్‌కర్నూల్ మండలం వనపట్ల గ్రామంలోని ఆంజనేయులుగౌడ్ యొక్క వ్యవసాయ పొలంలో పేకాట ఆడుతున్నారనే పక్కా సమాచారం మేరకు పేకాట స్థావరంపై ఎస్ఐ మహేందర్ తన సిబ్బందితో కలిసి దాడులు నిర్వహించి అచ్చంపేట మండలానికి చెందిన సుగురి మహేష్‌గౌడ్, శేఖర్, తెల్కపల్లి మండలానికి చెందిన ఆవుల నాగయ్య, ఉప్పల శివ, బాల చెన్నయ్య, కోడేరు మండలానికి చెందిన ప్రసాదరావు, పెద్దకొత్తపల్లి మండలానికి చెందిన రొట్టె రాములు, నాగర్‌కర్నూల్ మండలానికి చెందిన యూసుఫ్‌లు పేకాట ఆడుతూ పట్టుబడినారు. తాడూర్ మండలానికి చెందిన దేవుల ఆంజనేయులు పరారీలో ఉన్నట్లు పేర్కొన్నారు. పట్టుబడిన వారి నుంచి రూ.2,43,000ల నగదు, 6 మోటారు సైకిల్స్, ఒక కారు, 10 మొబైల్ ఫోన్లు, పేక ముక్కలను స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేసి రిమాండ్‌కు తరలించినట్లు ఎస్ఐ తెలిపారు.

## ఘనంగా స్వామి వివేకానంద జయంతి

**చిన్నంబావి, జనవరి 12 ప్రభాతవార్త :** మండల కేంద్రంతో పాటు పెద్దదగడ, పెద్దమారు, వివిధ గ్రామాలలో వివేకానందుని జయంతి సందర్భంగా పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. గ్రామ సర్పంచ్ సురెందర్‌సింగ్ ఆధ్వర్యంలో గ్రామ యువకులు పాల్గొని జయంతి నిర్వహించారు. అలాగే వివేకానందుని పాఠశాలలో ప్రిన్సిపల్ లింగస్వామి ఆధ్వర్యంలో జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు శ్రీలతరెడ్డి పాల్గొని జయంతి నిర్వహించారు. కార్యక్రమంలో సర్పంచ్ సురెందర్‌సింగ్, బిల్లు శ్రీను, కృష్ణ, రామకృష్ణ, బిచన్న, రాజశేఖర్, కర్ణకర్, ప్రిన్సిపల్ లింగస్వామి, విద్యార్థులు, వివేకానంద యూత్ అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.

## యువత దృఢ సంకల్ప శక్తిని కలిగి ఉండాలి



**లింగాల, జనవరి 12 ప్రభాతవార్త :** మాతృభూమికి, ప్రజానీకానికి సేవ చేసేందుకు దేశంలోని యువత దృఢ సంకల్ప శక్తిని కలిగి ఉండాలని బిజెపి మండల అధ్యక్షులు యాదగిరి సలేశ్వరం అన్నారు. శుక్రవారం మండలంలోని అప్పాయిపల్లి గ్రామంలో స్వామి వివేకానంద జయంతి వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. ఈసందర్భంగా స్వామి వివేకానందుని విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పిం చారు. ఈసందర్భంగా బిజెపి మండల అద్యక్షులు యాదగిరి సలేశ్వరం మాట్లాడుతూ స్వామి వివేకానందుని జయంతిని ప్రతి ఏడాది జనవరి 12న జాతీయ యువజన దినోత్సవంగా జరుపుకుంటారని తెలిపారు. ప్రజలు ఎక్కడ కష్టాల్లో ఉన్నారో అక్కడికి వెళ్లి వారి బాధలను తగ్గించాలని యువతకు పిలుపునివ్వడం జరిగిందన్నారు. వివేకానందుని స్ఫూర్తిని నేటి యువత ఆదర్శంగా తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో బిజెపి గ్రామ అధ్యక్షులు అశోక్, తుల సిరామ్, యండి జాంగిర్‌ప్రసాద్‌చారి, నవీన్, వంశీ, శ్రీరామ్, పాల్గొన్నారు.



**బిజినేపల్లి, జనవరి 12 ప్రభాతవార్త:** నేటితరం యువతకు స్ఫూర్తి ప్రదాత, ఆదర్శప్రాయుడు స్వామి వివేకానందుడని మాజీ సర్పంచ్ తిరుపతయ్య అన్నారు. స్వామి వివేకానంద జయంతి సందర్భంగా శుక్ర వారం కానాపూర్ గ్రామంలో స్వామి వివేకానంద విగ్రహానికి పూలమాల లు వేసి నివాళులర్పించారు. ఆయన మాట్లాడుతూ మనదేశ ఖ్యాతిని ప్రపంచ దేశాలకు చాటిచెప్పిన మహనీయుడు స్వామి వివేకానందుడని అన్నారు. కేవలం ముప్పై తొమ్మిది సంవత్సరాలు మాత్రమే జీవించినప్పటికి భారతదేశ ఖ్యాతిని, మన సంప్రదాయాలను ప్రపంచ వ్యాప్తంగా చాటిచెప్పిన వ్యక్తి స్వామి వివేకానంద అన్నారు. భారతదేశంలోనూ, పాశ్చాత్య దేశాలలోనూ తన గురువు రామకృష్ణ పరమహంస పేరు మీదుగా రామకృష్ణ మిషన్, రామకృష్ణ మఠాలను స్థాపించి ఎందరో విద్యావంతులను సమాజ సేవకు అంకితం చేసినగొప్ప వ్యక్తిగా కొనియాడారు. యువతకు స్ఫూర్తిగా మార్గ నిర్దేశకుడిగా నిలిచిన స్వామి వివేకానంద ఆశయాలకు అనుగుణంగాముందుకు సాగాలని కోరారు. కార్యక్రమంలో రఘుమారెడ్డి, వెంకటరెడ్డి, వెంకట్‌రాములుగౌడ్, రామన్‌గౌడ్, సురేష్, కొండారెడ్డి, ఆంజనేయులు పాల్గొన్నారు.

## వరుస చోరీలతో భయాందోళనలో ప్రజలు

**చిన్నంబావి, జనవరి 12 ప్రభాతవార్త:** మండల పరిధిలోని వివిధ గ్రామాలలో గతనెల రోజులుగా వరుస దొంగతనాలతో ప్రజలు భయభ్రాంతులకు గురవుతున్నారు. గతనెల రోజులుగా మండల పరిధిలోని బెక్కం రామలింగస్వామి దేవాలయం, దగడపల్లి రామాలయం, పెద్ద దగడలో వడ్ల సంచులు, గొర్రెల చోరీ లాంటి సంఘటనలలో దర్యాప్తు కొనసాగుతుండగానే మండల పరిధిలోని గూడెంలో గురువారం సీతారామాలయంలో పట్టపగలు నగలు చోరీకి గురికావడం ఆశ్చర్యానికి గురిచేసింది. అలాగే అదేరాత్రి మండల పరిధిలోని వెంకటంపల్లి గ్రామంలో ఆంజనేయస్వామి దేవాలయంలో చోరీ జరిగి హుండీని ధ్వంసం చేశారు. పై దేవాలయంలో బంగారు నగలు పోయినట్లుగా గ్రామస్తులు గుర్తించారు. ఈ విషయంపై స్థానిక పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. పై సంఘటనలపైమండల ప్రజలకు భయాందోళనలు నెలకొన్నాయి. వరుస దొంగతనాలతో స్థానికపోలీసులు గస్తీకాయడంలో విఫలమ వుతున్నారని మండల ప్రజలు భావిస్తున్నారు. వరుస సంఘటనలపై స్థానిక ఎస్పైని వివరణ కోరగా దర్యాప్తు కొనసాగుతున్నాయని తెలిపారు.

## పూర్వ విద్యార్థుల అపూర్వ కలయిక



**చిన్నంబావి, జనవరి 12 ప్రభాతవార్త:** మండల పరిధిలోని దగడపల్లి జడ్పీహెచ్ఎస్ ఉన్నత పాఠశాల 1990,2000 సంవత్సరం 10వ తరగతి చదివిన పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనంలో అందరు ఉత్సాహంగా ఉల్లాసంగా గడిపారు. 23 సంవత్సరాల తర్వాత క్లాస్‌మెట్‌లు కలవడం ఆనందం కలిగించిందని విద్యార్థులు పేర్కొన్నారు. ఆత్మీయ సమ్మేళనం సందర్భంగా పూర్వ విద్యార్థులకు చదువు చెప్పిన గురువులను ఘనంగా సన్మానించుకున్నారు. గురువులు మాట్లాడుతూ తల్లిదండ్రులు జన్మనిస్తే గురువులు మీకు విద్యాబుద్ధులతో పాటు సమాజంలో ఏవిధంగా మెలగాలని అంశాలను మాత్రమే మీకు బోధించామని వాటితో పాటు మీరు పెద్ద చదువులలో ఎన్నో విషయాలు నేర్చుకొని ఒక్కొక్కరు ఉన్నత స్థానాల్లో ఉండటాన్ని చూసి మేము గర్విస్తున్నామని అన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు గోవిందు, కె. ఈశ్వర్‌రెడ్డి, వెంకటస్వామిగౌడ్, రామదాసు, చెన్నకేశవులు, ప్రభాకర్‌రెడ్డి, పి. ఈశ్వర్‌రెడ్డి, యూనస్, రఘుపతిరావు, పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

## ఇండియా కూటమికి అనుకూలంగా ఉన్నవారిని కలుపుకోవాలి

### సిపిఐ జాతీయ కార్యదర్శి కె.నారాయణ

**అలంపూర్ జనవరి 12 ప్రభాతవార్త:** పార్లమెంటు ఎన్నికలు రాబోతున్నాయని అవి ఎంతో కీలకమని ఇండియా కూటమి ఎక్కువ సీట్లు గెలుస్తే కేంద్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం వస్తుందని మరి కేంద్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం రావాలంటే కాంగ్రెస్ పార్టీ ఇండియా కూటమికి అనుకూలంగా ఉన్నవారిని కలుపుకోవాలని సిపిఐ జాతీయ కార్యదర్శి కె.నారాయణ అన్నారు. శుక్రవారం జోగులాంబ గద్వాల జిల్లా శాంతినగర్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆ పార్టీ జాతీయ కార్యవర్గ సభ్యులు మాజీ ఎమ్మెల్యే చాడ వెంకట్‌రెడ్డితో కలిసి మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రధానమంత్రి మోడీది భస్మాసుర హస్తమని కేసీఆర్ తన కూతురుని కాపాడుకోవడానికి భస్మాసురుని వేడుకున్నాడు. ఎప్పుడైతే కేసీఆర్ మోడీ ఆశీషులు కేసీఆర్ పొందారో అప్పుడే ఓటమి చవి చూశారని అన్నారు. మోడీ కోసం తహతహలాడుతున్నా వారు పక్క రాష్ట్రంలో ఉన్నారు. వాళ్లకు హెచ్చరించేది ఏంటంటే బిజెపిని కౌగిలించుకుంటే ప్రత్యక్షంగాని పరోక్షంగా గాని ఓటమి తప్పదన్నారు. తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ తెలివిగా అందరిని కలుపుకుందని అందుకే ఆ పార్టీ విజయం సాధించిందన్నారు. మిగతా రాష్ట్రాలలో కాంగ్రెస్ పార్టీ అహంభావాన్ని ప్రదర్శించిందని అందుకే మూడు రాష్ట్రాల ఓటమి చెందారని తెలిపారు. తెలంగాణలో మాదిరిగా కాంగ్రెస్ పార్టీ అందరిని కలుపుకుని పోయింటే ఫలితాలు వేరే ఉండవని అభిప్రాయపడ్డారు. తెలంగాణలో బిఆర్ఎస్ పార్టీ ఓటమికి మోడీ, కేసీఆర్ అహంభావం అయితే మిగతా మూడు రాష్ట్రలలో కాంగ్రెస్ పార్టీ ఓటమికి కాంగ్రెస్ అహంభావం కారణమన్నారు. మోడీ లాంటి వ్యక్తి మళ్లీ గెలుస్తే దేశం ఒకటే ఉండదని బిజెపి అనుసరిస్తున్న సంకుచిత వైఖరి వల్ల దేశం ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా అధ్యక్షులు ఆంజనేయులు, తదితరులు ఉన్నారు.

